కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 17 జనవరి 2026 | 16 పేజీలు





## భూకంపాన్ని తలపిస్తున్న ఓసిపి-5

# బ్లాస్టింగ్‌లు

2లో

ఇళ్లపైకి ఎగసిపడుతున్న దుమ్ము ధూళి.. రోగులకు నరకయాతన.. బీటలు వాడుతున్న ఇండ్లు.. భయంతో జీవిస్తున్న గోదావరిఖని ప్రజలు .. ఫిర్యాదులు పట్టించుకోని సింగరేణి అధికారులు.. నష్టపరిహారం ఇవ్వాలంటూ బాధితుల డిమాండ్.. పేలుళ్లు ఆపకపోతే ఉద్యమం తప్పదన్న హెచ్చరిక

గోదావరిఖని, ప్రభాతవార్త : సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో, ముఖ్యంగా ఓసిపి-5లో జరుగుతున్న భారీ బ్లాస్టింగ్‌లు గోదావరిఖని పట్టణాన్ని భయాందోళనలోకి నెట్టేశాయి. ఉత్పత్తి లక్ష్యాల సాధనే ప్రధానంగా భావిస్తున్న యాజమాన్యం చేపడుతున్న ఈ పేలుళ్లు భూకంపాన్ని తలపించే స్థాయిలో ఉండటంతో ప్రజల జీవన భద్రత ప్రశ్నార్థకంగా మారింది. పేలుడు శబ్దం, భూమి కంపించడం, ఇళ్ల గోడలు కదలడం, పైకప్పుల నుంచి దుమ్ము రాలడం ఇవన్నీ ఇప్పుడు గోదావరిఖనిలో సాధారణ దృశ్యాలుగా మారిపోయాయి. ఓసిపి-5 గనికి ఆనుకుని ఉన్న విఠల్‌నగర్, సీతనగర్, సంజయ్ నగర్, పాత గోదావరిఖని, 12వ డివిజన్ ప్రాంతాల్లో రోజుకు ఒకటి కంటే ఎక్కువసార్లు బ్లాస్టింగ్‌లు జరుగుతున్నాయి.



2లో

## రాజన్న ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్లలో కలిపి రూ.150 కోట్ల నిధులు

- తుది దశలో మేడారం గద్దెల పనులు
- భక్తుల విశ్వసాలకు అనుగుణంగా అభివృద్ధి
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- రూ.కోటి నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వేములవాడ, ప్రభాతవార్త: భక్తుల విశ్వసాలకు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్‌లలో కలిపి రూ.150కోట్ల నిధులు మంజూరు చేశారని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.

## ఖాళీ అవుతున్న మావోయిస్టుల కంచుకోట.. పోలీసుల ముందు 52మంది లొంగుబాటు..

*లొంగిపోయిన వారిలో 21మంది మహిళలు, 31మంది పురుషులు.. 1కోటి 41లక్షల రివార్డు అందజేత..*

*లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ, ఎవోబి కమిటీ సభ్యులు..*

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారతదేశంలో గత 50 సంవత్స రాలుగా దక్షిణాది రాష్ట్రాలలో అనాటి పీపుల్స్ వార్ పార్టీ, నేటి మావోయిస్టు పార్టీ 8రాష్ట్రాలలో పాలకప్రభుత్వాలకు సమాంతర ప్రభుత్వాలను నడిపి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ముప్పతిప్పలు పెట్టి అంతర్గత భద్రతకు సవాల్ విసిరిన మావోయిస్టు కేంద్ర, రాష్ట్రాల కమిటీలు అపరేషన్ కగార్ అమలు చేయడంతో అతలాకుతలమైన చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కేంద్ర భద్రత బలగాలు ఆయా రాష్ట్రాల పోలీస్ బలగాలు దండకారణ్యాన్ని రెండు సంవత్సరాలుగా నలుదిక్కుల జల్లెడ పడుతుండడంతో సంవత్సరన్నర కాలంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఆగ్రనాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులతో పాటు వందలాది మంది ఎదురుకాల్పుల్లో మృత్యువాత పడగా, సుమారు 1500మందికి పైగా ప్రభుత్వాల ముందు, పోలీసుల ముందు లొంగిపోయారు.




2లో

## ఆదరించి గెలిపించిన ధర్మపురి ప్రజల రుణం తీర్చుకుంటా....

రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి,ప్రభాతవార్త. తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని,వారి ఆశీర్వాదంతోనే మంత్రిని అయ్యానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తలతో మంత్రి సమావేశం నిర్వహించారు.



2లో

# భూకంపాన్ని తలపిస్తున్న ఓసిపి-5 బ్లాస్టింగ్‌లు

మొదటిపేజీ తరువాయి

పేలుడు జరిగిన ప్రతిసారీ కాలనీలు ఒక్కసారిగా వణికిపోతున్నాయి. "ఇది మైనింగ్ బ్లాస్టింగ్ కాదు.. భూకంపమే" అని స్థానికులు వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇళ్లపైకి ఎగసిపడుతున్న దుమ్ము ధూళి బ్లాస్టింగ్ జరిగిన వెంటనే గనుల నుంచి ఎగసిపడుతున్న దుమ్ము ధూళి కాలనీలను కమ్మేస్తోంది. ఇళ్ల పైకప్పులు, కిటికీలు, తలుపులు, వాహనాలు, తాగునీటి ట్యాంకులు అన్నీ బూడిదతో నిండిపోతున్నాయి. రోజుకు రెండుసార్లు ఇల్లు శుభ్రం చేసినా ఉపయోగం లేదని మహిళలు వాపోతున్నారు. "పొద్దున శుభ్రం చేస్తే సాయంత్రానికి మళ్లీ దుమ్మే" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము ధూళి కారణంగా ఆహారం, నీరు కూడా కలుషితమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంట్లో ఉంచిన బియ్యం, పప్పులు, కూరగాయలపై కూడా దుమ్ము పేరుకుపోతోందని చెబుతు న్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రోగులకు నరకయాత బ్లాస్టింగ్‌లతో ఎగసిపడుతున్న దుమ్ము ధూళి కారణంగా ఆస్తమా, శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బులతో బాధపడుతున్న రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊపిరాడక ఆస్పత్రులకు పరుగులు తీస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని స్థానిక వైద్యులు చెబుతున్నారు. చిన్నపిల్లల్లో దగ్గు, జలుబు, కంటి మంటలు విపరీతంగా పెరిగాయని వారు హెచ్చరిస్తున్నారు. వృద్ధులు రాత్రివేళ ఊపిరాడక నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. "మాస్క్ పెట్టుకుని ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఇది జీవితం కాదు.. శిక్ష" అంటూ బాధితులు వాపోతున్నారు. బీటలు వాడుతున్న ఇండ్లు ఓసిపి-5 బ్లాస్టింగ్‌ల ప్రభావంతో కాలనీల్లోని అనేక ఇళ్ల గోడలకు బీటలు పడ్డాయి. కొన్నిచోట్ల పైకప్పుల నుంచి సున్నం రాలిపోతోంది. ఇటీవలి ఘటనలో 12వ డివిజన్‌కు చెందిన ఆటో డ్రైవర్ కలగూర రమేష్ ఇంట్లో బ్లాస్టింగ్ ధాటికి గోడలు బీటలు వారిపోయి, సెల్ఫ్‌లు ఒక్కసారిగా కూలిపోయాయి. ఇంట్లో ఉన్న వస్తువులు ధ్వంసమయ్యాయి. అదృష్టవశాత్తు కుటుంబ సభ్యులకు ప్రాణహాని జరగకపోయినా, "తర్వాతి పేలుడుతో ఇల్లు కూలిపోతుందేమో" అన్న భయం వారిని వెంటాడుతోంది. ఇది ఒక్క ఇంటి సమస్య కాదని, కాలనీల్లో అనేక ఇళ్లకు ఇదే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. నిద్రలేని రాత్రులు.. భయంతో జీవనం పేలుళ్లు రాత్రివేళ కూడా జరగడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడి బయటకు పరుగులు తీస్తున్న ఘటనలు తరచూ జరుగుతున్నాయి. చిన్నపిల్లలు ఏడుస్తుండగా, వృద్ధులు గుండె ఆగిపోతుందేమోనన్న భయంతో వణికిపోతున్నారు. "పిల్లలను స్కూల్‌కు పంపాలన్నా భయం.. ఇంట్లో ఉంచాలన్నా భయం" అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భయం, అనిశ్చితితో జీవనం సాగిస్తున్నామని ప్రజలు చెబుతున్నారు. ఫిర్యాదులు పట్టించుకోని సింగరేణి అధికారులు ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు సింగరేణి అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులకు విన్నవించినా, "ఉత్పత్తి లక్ష్యాలు" అనే సమాధానం తప్ప స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని వారు వాపోతున్నారు. గతంలో నిరసనలు జరిగినప్పుడు కొద్ది రోజులు మాత్రమే బ్లాస్టింగ్ తీవ్రత తగ్గించి, పరిస్థితి చల్లారగానే మళ్లీ యథావిధిగా పేలుళ్లు కొనసాగించడం సింగరేణి యాజమాన్యానికి అలవాటుగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నష్టపరిహారం ఇవ్వాలంటూ బాధితుల డిమాండ్ పేలుళ్ల వల్ల ఇళ్లకు జరిగిన నష్టానికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. దెబ్బతిన్న ఇళ్లకు తక్షణమే మరమ్మతులు చేయించి, తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు. రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ ఉద్యోగులైన బాధితులు ఈ నష్టాన్ని భరించే స్థితిలో లేరని స్థానికులు చెబుతున్నారు. "ఇల్లు కూలితే మేమెక్కడికి పోవాలి?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఉద్యమానికి హెచ్చరి కసింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించకపోతే ఉద్యమం తప్పదని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. ఓసిపి-5తో పాటు ఇతర గనుల వద్ద నిరసనలు, ధర్నాలు, ముట్టడులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా భద్రతకు చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా.. ఓసిపి-5 బ్లాస్టింగ్‌లు గోదావరిఖని ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశాయి. ఉత్పత్తి పెంపు అవసరమే అయినా, ప్రజల ప్రాణాలు, ఇళ్లు, ఆరోగ్యం తాకట్టు పెట్టడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారాలు చూపకపోతే, ఈ సమస్య ప్రజా ఉద్యమంగా మారడం ఖాయమనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. యి.

## ఖాళీ అవుతున్న మావోయిస్టుల కంచుకోట..
## పోలీసుల ముందు 52మంది లొంగుబాటు..

*లొంగిపోయిన వారిలో 21మంది మహిళలు, 31మంది పురుషులు.. 1కోటి 41లక్షల రివార్డు అందజేత..*

*లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ, ఎవోబి కమిటీ సభ్యులు..*

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** మావోయిస్టు కేంద్ర కమిటీ బలగాలకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కర్రగుట్టలు భద్రత వలయంగా ఉండేవి. కర్రగుట్టలను పోలీసులు చుట్టుముట్టడంతో చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెల్లచెదురైన మావోయిస్టులు వారి మధ్యన సమాచార వ్యవస్థ లేక ఎదురుకాల్పుల్లో మృతిచెందేవారు మృతిచెందారు. ప్రభుత్వాలు పునరవాస పథకాలు ప్రకటించడంతో లొంగిపోయేవారు నేటికి ఇంక లొంగిపోతునే ఉన్నారు. ఆ దిశలో భాగంగానే గురువారం చత్తీస్‌ఘడ్ రాష్ట్ర బీజాపూర్ ఎస్పి డాక్టర్ జితేందర్ కుమార్ యాదవ్ ఎదుట 52మంది మావోయిస్టు నక్సల్స్ ఆయుదాలతో లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 21మంది మహిళలు, 31మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారంత దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ ఎవోబి మ్రాఘర్ ఎరియా కమిటీ సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 49మంది నక్సల్స్‌పై కోటి 41లక్షల రూపాయల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. సరెండర్ అయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి చెందిన నాయకులు కాగా, ఎవోబి బామ్రాఘర్ ఎరియా కమిటీ మహారాష్ట్రకు చెందిన మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమంలో వీరంత లొంగిపోయినట్లు జిల్లా ఎస్పి జితేందర్ కుమార్ యాదవ్ వెల్లడించారు. ఇప్పటికి దండకారణ్యంలో అక్కడక్కడ మిగిలిపోయిన మావోయిస్టులు కాలంచెల్లిన సిద్దాంతాలతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా జనజీవన స్రవంతిలోకి రావాలని బీజాపూర్ ఎస్పి మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఇది ఇలా ఉండగా, చత్తీస్‌ఘడ్, ఆంధ్ర ప్రాంత సరిహద్దులో ఉన్న కర్రగుట్టల నుండి నేషనల్ పార్క్ వరకు చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రోడ్లు వేయడం సగమేరకు పూర్తికావచ్చిందని, ఆ రోడ్డు పూర్తియితే దండకారణ్యంలో చీమ చిటుక్కుమన్న పోలీసు బలగాలు ఆక్కడ చేరుకుంటాయని పోలీసు అధికారులు వెల్లడిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి 8రాష్ట్రాలకు కంచుకోటగా ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రం 2003 నుండి 2025వరకు మావోయిస్టు పార్టీ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారి కార్యాకలాపాలు నిర్వహించడం జరిగింది. పోలీసుల ఆదీనంలోకి కర్రగుట్టల ఏరియా వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని కరడుగట్టిన 30-40 సంవత్సరాల పాటు పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి ప్రజా ఉద్యమాలు కొనసాగించిన మావోయిస్టు నేతలు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోవడం దండకారణ్యంలో మావోయిస్టుల సంఖ్య రోజురోజుకు తగ్గుతూ వస్తుంది. ఇప్పటికి దేశంలో ఎక్కడ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థలతో శాంతిచర్యల ఊసు ఎత్తకపోవడంతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఎరివేత కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందని భద్రత బలగాలు వెల్లడిస్తుండగా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించుకున్న మార్చి 31 లోపు మావోయిస్టు పార్టీ మరింత సన్నగిల్లుతుంది. పూర్తిగా ఎరివేత కార్యక్రమం జరగకపోవచ్చుఅని ఈ పార్టీ ఉద్యమ తీరు మరోరూపంలో మరో ప్రాంతంలో చాపకిందినీరులాగా, కొనసాగుతుందని ప్రజాసంఘాలు అంటున్నప్పటికి ఎక్కడైతే అనిచివేత ఉంటుందో.. ? ఎక్కడైతే దోపిడి ఉంటుందో..? అక్కడ తిరుగుబాటు అనేది ఎదో రూపంలో పుట్టుకస్తుందని ఇప్పుడు దేశాన్ని పట్టిపీడిస్తున్న వైట్ కాలర్ నేరాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారిస్తే తప్ప.. దేశంలో అంతర్గత భద్రతకు ముప్పు తప్పుతుందని లేని పక్షంలో ఇంతకంటే ఎక్కువనష్టం వైట్‌కాలర్ నేరాలతోనే దేశంలో శాంతి భద్రతలు అతలాకుతలం అవుతున్నాయని మేధావివర్గాలు వాపోతున్నాయి.







## రాజన్న ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్లలో కలిపి రూ.150 కోట్ల నిధులు

- తుది దశలో మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు
- భక్తుల విశ్వసాలకు అనుగుణంగా అభివృద్ధి
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- రూ.కోటి నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వేములవాడ, ప్రభాతవార్త:** భక్తుల విశ్వసాలకు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్‌లలో కలిపి రూ.150కోట్ల నిధులు మంజూరు చేశారని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ.కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వివిధ శాఖల నుంచి నిధులు తీసుకు వచ్చి వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన కృషి, సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆసక్తితో రాజన్న ఆలయ విస్తరణకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల దేవుడిగా పేరు గాంచిన రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగిస్తున్నాయని తెలిపారు. అలాగే సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు రూ.200కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. వందల ఏండ్లపాటు చరిత్రలో నిలిచేలా చరిత్ర తెలిసేలా నిర్మాణాలు పూర్తవుతున్నాయని వివరించారు. మేడారం జాతరకు ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేశారు. మేడారం జాతరకు ఇక్కడి భక్తులు రావాలని కోరారు. ఇటు రాజన్న ఆలయ విస్తరణ పనులు, మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు జరుగుతుండటంతో సిఎం రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నారని వివరించారు. జిల్లా కేంద్రంలో రూ.5కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నామని, మండలాల్లో సైతం భవనాలు నిర్మించుకు నేందుకు అవకకాశం ఉందని తెలిపారు. 60 ఏళ్ల వయస్సు వారు కూడా మహిళాసంఘాలలో చేరవచ్చని వివరించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామ తెలిపారు. ఇన్‌ఛార్జి కలెక్టర్, విటిఎడిఎ వైస్ చైర్మన్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయయ అభివృద్ధి పనుల్లో భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్‌డిఓ రాధాబాయ్, తహాశీల్దార్ విజయ ప్రకాష్ రావు తదితరులున్నారు.

## ఆదరించి గెలిపించిన ధర్మపురి ప్రజల రుణం తీర్చుకుంటా.

రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



**ధర్మపురి, ప్రభాతవార్త.** తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని, వారి ఆశీర్వాదంతోనే మంత్రిని అయ్యానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తలతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కు చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందారపు రామన్న తో పాటు మాజీ కౌన్సిలర్లు అయ్యోర్ వేణుగోపాల్, యూనిస్, హాజీ వార్డు మెంబర్ స్తంభంకాడి రమేష్ ,మరి కొందరు నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా మంత్రి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా పార్టీలోకి చేరిన వారితోపాటు పార్టీలోని సీనియర్ నాయకులందరినీ సమన్వయం చేస్తూ,ప్రతి కార్యకర్త గౌరవాన్ని కాపాడుతామని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత రెండు సంవత్సరాలుగా ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని, ధర్మపురి క్షేత్రంలోని మూతబడిన సంస్కృతాంధ్ర కళాశాలను తిరిగి ప్రారంభించడం జరిగిందని అన్నారు. ధర్మపురిలో మంజూరైన డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాలు, గోదావరి సీనరేజ్ పనులు కొద్ది రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 20న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ధర్మపురి మండలానికి వస్తున్నారని, బట్టి విక్రమార్క చేతుల మీదుగా పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అంతకు ముందు శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్ సొల్ల భీమయ్య, చీపిరిశెట్టి రాజేష్, సంగ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కుట్రలు ఫలించలేదు

**-పెద్దపల్లి చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటాం**

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ప్రజలు భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి చూసి మహారాష్ట్రలో బిజెపికి అవకాశం ఇచ్చారని పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ అన్నారు. మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల పెద్దపల్లిలో బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శుక్రవారం సంబురాలు నిర్వహించారు. మిఠాయిలు పంచి, టపాకాయలు పేల్చి ఘనంగా విజయోత్సవ సంబరాలు చేపట్టారు. అనంతరం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కూటమికి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మొన్న కేరళ మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి కార్పొరేషన్ కైవసం చేసుకోవడం జరిగిందని, రేపు తెలంగాణలో కూడా మున్సిపల్ ఎన్నికల్లో అన్ని చోట్ల ప్రజలు బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి మున్సిపల్‌లో కూడా కాషాయ జెండా



ఎగిరేసి చైర్మన్ పీఠాన్ని కైవాసం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు, సర్పంచ్ వెల్పుల రమేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, తాళ్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్, బోలోవేన సురేందర్, ఉపాధ్యక్షులు పిట్ట వినయ్, కోశాధికారి సతీష్, కార్యదర్శులు పోగుల రాజు, మహేష్, ముంజ రాజేంద్రప్రసాద్, బొడ్డుపల్లి అంజి, పడాల శ్రీను, మోసం పల్లి శ్రీధర్, హరీష్, మధుకర్, శివసాయి, వినోద్, సాగర్, సతీష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# హరిపురంలో ఘనంగా కనుమ వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి కనుమ పండుగ సందర్భంగా పశువులకు పూలమాల వేసి పూజించారు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఏడాది పొడవునా రైతన్నలకు వ్యవసాయంలో తోడుగా సాయం అందించిన పశువులను పూజించి వాటికి వందనాలు చేసి వాటిని పూజించే గొప్ప సాంప్రదాయ వేడుక కనుమ అని రైతన్నలు, పశుపక్ష్యాదులు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంటలతో జీవించాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో అమ్ముల బిక్షపతి యాదవ్, మద్దెల గట్టు యాదవ్ , అయిలి స్వామి ,బండి ప్రభాకర్ , ఐలయ్య , ఈద శంకర్ , గంట లక్ష్మయ్య ,గుండేటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీకి అవార్డులు పంట

రామగిరి, ప్రభాతవార్త:

లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ 8 ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీకాలనీ 11 కేటగిరిలో అవార్డులు దక్కించుకుంది. శుక్రవారం బొంతకుంటపల్లిలోని ఫోటో ఫామ్ విజయ ఏసి ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి హోస్ట్ క్లబ్‌గా రీజియన్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రీజియన్ చైర్‌పర్సన్ లయన్ రేకులపల్లి శశాంక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ ఆర్ట్ ఆఫ్ పేరెంటింగు అంశంపై లయన్స్ కుటుంబాలు, పిల్లల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించి, పిల్లలను ఇతరులతో పోల్చకూడదని, విలువలు నేర్పాలని, భోజనం సమయంలో టీవీ చూడకూడదని, బెడ్‌రూమ్‌లో సెల్‌ఫోన్ వాడకూడదని సూచించారు. అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 114 సేవా కార్యక్రమాల ద్వారా సుమారు 7,000 మందికి సేవలు అందించి, రీజియన్‌లోని 7 క్లబ్బులలో రెండవ ఉత్తమ క్లబ్‌గా నిలిచి 2వ బెస్ట్ క్లబ్ ఆఫ్ ది రీజియన్ అవార్డు గెలుచుకుంది. క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్‌కు ఉత్తమ అధ్యక్షుడు, కార్యదర్శి లయన్ అబ్బు కేశవ రెడ్డికి ఉత్తమ కార్యదర్శి అవార్డులు లభించాయి. క్లబ్‌కు మొత్తం 11 కేటగిరీలలో అవార్డులు



లభించాయి. ఈ బహుమతులను ముఖ్య అధితి మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ రీజినల్ చైర్మన్ శశాంక, జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.అనంతరం క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం క్లబ్ సభ్యులు, దాతల సహకారమేనని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల కోసం ముందుండి సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, గుండ శ్రీనివాస్, సభ్యులు మేకల గణేష్, బేరి కుమార్, జంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్, ఓటర్ తుది జాబితా విడుదల

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గోనే అన్వేష్ శుక్రవారం పోలింగ్ స్టేషన్ తుది జాబితాను, పోలింగ్ స్టేషన్ వారీగా తుది ఫొటో ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.సంపత్, టిపిబిఓ బి.వినోద్, టిఓ పి.అన్వేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఓదెలలో అరైవ్ అలైవ్ కార్యక్రమంపై అవగాహన

ఓదెల, ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదాలు తగ్గించి ప్రాణ నష్టాలను నివారించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని ఓదెల మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రభుత్వ వైద్యుడు, డీటీ గౌతమ్,ఓదెల, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నరుఈ సందర్భంగా తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# పెద్దపల్లి ప్రజలను చల్లంగా చూడాలి

శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న

విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని ఎమ్మెల్యే విజయ రమణా రావు వేడుకున్నారు. ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున నాగవెల్లి పట్నాల మహోత్సవ ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## పసరలో ముఖ్యమంత్రి స్వాగత తోరణం కొత్త శోభ

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మేడారం జాతరకు ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక,సందర్భంగా మండలంలోని పసర గ్రామంలో 163 వ జాతీయ రహదారిపై డబుల్ లైన్ ను కవర్ చేస్తూ స్వాగతం తోరణం ఏర్పాటు చేశారు.శుక్రవారం ఏర్పాటుచేసిన ఈ స్వాగత తోరణం స్థానికులను ఎంతగానో ఆకర్షిస్తుంది. అంతేకాక గ్రామానికి కొత్త శోభ వచ్చినట్లుగా కళకళ కనిపిస్తుందని స్థానికుల అభిప్రాయపడుతున్నారు. మరికొందరు స్వాగత తోరణం బాగుందని సెల్ఫీలు దిగుతూ ఫోటోలకు ఫోజులిస్తున్నారు.

# వార్డు సభ్యులకు బాల్యమిత్రుల ఘన సన్మానం

**-స్నేహ పూర్వక సన్మానంతో సందడిగా వేడుక**

జూలపల్లి,ప్రభాతవార్త:



చిన్ననాడు కలిసి చదువుకున్నారు.కలిసి ఆడుకున్నారు.నేడు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతుంటే ఆ స్నేహితుల ఆనందానికి అవధులు లేవు.జూలపల్లి మండల కేంద్రంలో 2006-2007 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రుల కలయిక శుక్రవారం సందడిగా సాగింది.ఇటీవల జరిగిన ఎన్నికల్లో జూలపల్లి నుండి 10వ వార్డు సభ్యుడిగా మహమ్మద్ అంకుష్,అబ్బాపూర్ గ్రామం నుండి 5వ వార్డు సభ్యుడిగా పబ్బాల శంకర్ ఘన విజయం సాధించారు.తమతో పాటు చదువుకున్న స్నేహితులు ప్రజా సేవలో అడుగుపెట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ,పదవ తరగతి బాల్యమిత్రులందరూ కలిసి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మిత్రులు అంకుష్, శంకర్‌లను శాలువాలతో కప్పి,పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ,తమ మిత్రులు వార్డు సభ్యులుగా గ్రామానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.చదువుకునే రోజుల్లోనే పదిమందికి సాయం చేసే గుణం ఉన్న వీరు,ఇప్పుడు వార్డు సభ్యులుగా ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉంది.మా స్నేహితుల విజయం మా అందరి విజయం.అని తోటి మిత్రులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో సిసి రోడ్డుపై పడి యువకుడు మృతి

మల్యాల /ప్రభాతవార్త



రాయికల్ మండల కేంద్రానికి చెందిన పస్తం అర్జున్ (27) యువకుడు కొండగట్టు వద్ద కూలి పని చేసుకుంటూ ఉండగా, గత నెల 31న అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో నడుచుకుంటూ వెళ్తుండగా, విద్యుత్ స్తంభానికి తాకి సిసి రోడ్డుపై పడి స్పృహ తప్పి పోగా, విషయం తెలుసుకున్న అతను తమ్ముడు జగన్ ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 15న రాత్రి మృతి చెందినట్లు, ఈ మేరకు జగన్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

# పల్లగుట్టపై దైవ కాంతులు మన్నెగూడెంలో విగ్రహాల ప్రతిష్టాపన

## మహాముహూర్తం ఖరారు

**భీమారం, ప్రభాతవార్త:**

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ పల్లగుట్టపై దైవ కృపతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియనుంది. గ్రామస్తుల భక్తిశ్రద్ధలతో నూతనంగా నిర్మించిన ఐదు దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్టాపనకు శుభ ముహూర్తం ఖరారైంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సమావేశంలో మన్నెగూడెం గ్రామ నూతన పాలకవర్గ సభ్యులు, వీడీసీ ప్రతినిధులు, వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొని ఐదు దేవాలయాల్లో జరగబోయే విగ్రహ ప్రతిష్టాపన



కార్యక్రమాలు, ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. హంపి పీఠాధిపతి ఆశీర్వచనాలు, సూచనల మేరకు మే 2వ తేదీ నుంచి ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు ప్రారంభమై మే 4వ తేదీన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. ఈ మహోత్సవానికి ముందు ఒకసారి గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం మంచిదని సభ్యులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల సమ్మతితో మే 4వ తేదీన విగ్రహాల ప్రతిష్టాపన నిర్వహించాలని తుది నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ పవిత్ర ఆధ్యాత్మిక క్రతువును విజయవంతం చేయడానికి మన్నెగూడెం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిభావంతో పాల్గొనాలని గ్రామ కమిటీ సభ్యులు హృదయపూర్వకంగా కోరారు.




# భీమారం మండలంలో గ్రామాల్లో క్రీడా, సాంస్కృతిక సంబరాలు

**భీమారం, ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భీమారం మండలంలోని ఒడ్యాడ్, లింగంపేట గ్రామాల్లో క్రీడాసాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఒడ్యాడ్ గ్రామంలో సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ ఆధ్వర్యంలో కబడ్డీ, క్రికెట్ పోటీలు మరియు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. యువత, మహిళలు తమ నైపుణ్యాలను ప్రదర్శించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ కోరారు. లింగంపేట గ్రామంలో సర్పంచ్ వెలుమాల సుప్రియ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్, ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, మేమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. యువతను క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సహిస్తున్నందుకు సర్పంచ్‌లను గ్రామస్తులు, ఎన్నారై పలుక ఆనందం లు అభినందించారు.

# భీమారం, మేడిపల్లి మండలాలో సంప్రదాయ వైభవంగా మూడు రోజుల సంక్రాంతి సంబరాలు

**భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త:**

భీమారం, మేడిపల్లి మండల కేంద్రంతో పాటు మండలాలలోని పరిసర గ్రామాలలో మకర సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భోగి మంటలతో ప్రారంభమైన ఈ పండుగ వేడుకలు మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా కొనసాగాయి. పాఠశాలలకు సెలవులు రావడంతో చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందోత్సాహాలతో కాలాన్ని గడిపారు. గ్రామాలన్నీ పిల్లల హర్షధ్వానాలతో కళకళలాడాయి. ప్రతి ఇంట్లో సంప్రదాయ వంటకాలు గారెలు, సకినాలు, అరిసెలు వంటి పిండివంటలతో పండుగ విందులు ఘనంగా జరిగాయి. బంధువులు, ఆత్మీయులు ఒకేచోట చేరి ఆప్యాయతతో సంక్రాంతిని జరుపుకోవడం కనిపించింది. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లు యువతలో ఉత్సాహాన్ని నింపాయి. మరోవైపు మహిళలు, ఆడపడుచులు ఇంటి ముందర రంగురంగుల ముగ్గులు వేసి పల్లె సంస్కృతిని మరింత చాటిచెప్పారు. మొత్తంగా భీమారం, మేడిపల్లి మండలాలలోని సంక్రాంతి వేడుకలు సంప్రదాయం, సంస్కృతి, స్నేహభావం మరియు ఐక్యతకు ప్రతీకగా నిలిచి పల్లె వాతావరణాన్ని పండుగ శోభతో నింపాయి.



# ఉమ్మడి మేడిపల్లి వాలీబాల్ టోర్నమెంట్

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ఉమ్మడి మేడిపెల్లి మండల స్థాయి విలేజ్ టూ విలేజ్ వాలీబాల్ టోర్నమెంట్ కల్వకోట గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపెల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిళ్ల రమేష్, ఉప సర్పంచ్ ఆదే రవితేజ, వార్డ్ మెంబెర్స్ ముజహీద్, ఎల్ల రాజేష్, నాంతబాద్ నవీన్, ఎండీ. యూసఫ్, పల్లి మనోజ్, గ్రామ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ మొబిన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముసాయిదా పోలింగ్ స్టేషన్ల తుది జాబితా విడుదల

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని 33 వార్డులకు సంబంధించి పోలింగ్ స్టేషన్లో తుది జాబితాను విడుదల చేసినట్లు కమిషనర్ రవీందర్ తెలిపారు. ఇట్టి జాబితాను ప్రజల సమాచార నిమిత్తం స్థానిక మున్సిపల్, తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంతోపాటు మండలంలో మేడిపల్లి రాయికల్లో మకర సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు మహిళలు తమ ఇండ్ల ముందు వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. గ్రామాల్లోని రైతులు పంట పొలాల్లో ఆవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, శ్రీ అయ్యప్ప, శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ, మహదేవ స్వామి ఆలయాలతో పాటు పాటు మండలంలోని పలు గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ మేరకు చిన్నారులు గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందోత్సాహాల మధ్యలో గడిపారు.

# డిఫెన్స్ ఇవ్ డ్రైవింగ్ పై అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాంలో భాగంగా డిఫెన్స్ ఇవ్ డ్రైవింగ్ అనే విషయంపై వాహనదారులకు ఎస్ఐ చిరంజీవి అవగాహన కల్పించారు. కోరుట్ల మండలంలోని కల్లూర్ గ్రామంలో ప్రయాణికులు అందరికీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. హెల్మెట్స్ లేకుండా బైక్ పై ప్రయాణం చేసే వారికి, హెల్మెట్ ధరించి రోడ్డుపైన వెళ్తున్న వాడితో రోజాపూలు ఇచ్చివారు కూడా వారిలాగా హెల్మెట్ ధరించాలి అనేసి చెప్పిస్తూ, హెల్మెట్ స్వచ్ఛందంగా ధరించిన వారందరికీ , సీటు బెల్టు పెట్టుకొని కారులో ప్రయాణిస్తున్న వారందరికీ, స్థానిక ఎస్ఐ ఎం. చిరంజీవి వారి సిబ్బంది రోజా పూలు ఇచ్చి వారిని అభినందించారు. డిఫెన్స్ ఇన్ డ్రైవింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ మీద ప్రయాణించాలని, కారులో వెళ్ళేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ ధరించాలని, వాహనాలను ఓవర్ స్పీడ్ తో కాకుండా నార్మల్ స్పీడ్ తో వెళ్లాలని, తాగి వాహనాలను నడపొద్దని ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క ప్రయాణాన్ని ప్రారంభించే ముందు వాళ్ళ కుటుంబ సభ్యులు, భార్యా పిల్లలను గుర్తు చేసుకొని వారి యొక్క ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. గ్రామస్తులు, పోలీసులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ౖ, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ కోరుట్ల మండలానికి సంబంధించిన రూ. 1కోటి 59 లక్షల 18వేల 444 విలువగల 159 కళ్యాణ లక్ష్మి ౖ షాదీ, ముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ 21 వ వార్డుకు చెందిన నబి, 25 మంది యువకులు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మకిలి దాస్, జిల్లా క్రీడల అధికారి రవికుమార్, ఎంఈఓ లక్ష్మి ౖనర్సయ్యలు మాట్లాడుతూ దేశ గౌరవాన్ని నిలబెట్టే ఒలంపిక్ లాంటి క్రీడల్లో మెడల్స్ సాదించాలంటే గ్రామస్తాయి నుంచే పిల్లల్లని ప్రోత్సాహించాలని, గ్రామస్థాయిలో క్రీడాభివృద్ధి జరగాలన్నారు. ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, పిజకల్ డైరెక్టర్ పుష్పలత, విశ్వప్రసాద్, కృష్ణప్రసాద్, పవన్ కుమార్,, శ్యాంసుందర్, అశోక్ కుమార్, పిఈటి లు యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి దివ్యాంగుని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుశుక్రవారం కలెక్టరేట్ లో మహిళ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఉపకరణాల ఉచిత పంపిణీ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. అర్హులైన దివ్యాంగులకు అవసరమైన స్కూటీలు, బ్యాటరీ వాకర్స్, బ్యాటరీ సైకిళ్ళు , లాప్టాప్ లు, 5జి ఫోన్లు వంటి 9 రకాల ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉచిత ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వాకర్స్, బ్యాటరీ సైకిళ్ళ పంపిణీ వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని అన్నారు. దివ్యాంగులు సమాజంలో స్వావలంబులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవుతున్నాయని తెలిపారు. అర్హులైన ఒక్కరూ మిగలకుండా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్కూటీలు, బ్యాటరీ వాకర్స్, బ్యాటరీ సైకిళ్ళు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి పథకాలు రూపొందిస్తున్నామని తెలిపారు. వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు. సమాన హక్కులు, సమాన అవకాశాలే ప్రభుత్వ విధానమన్నారు. సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. దివ్యాంగుల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ వారి పక్షానే ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. సంక్షేమం ద్వారా సమాజంలో సమతుల్యత సాధ్యమవుతుందని చెప్పారు. దివ్యాంగులు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వారి వెన్నంటి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. దివ్యాంగుల కోసం అన్నిరకాలుగా అందుబాటులో ఉండి అన్ని రకాలుగా అర్హులైన ప్రతిఒక్కరికి కూడా ప్రభుత్వ ప్రయోజనాలు అందేవిధంగా సహకరిస్తామని తెలిపారు. రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా ప్రజా భవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈరోజు ఇంత పెద్ద ఎత్తున జగిత్యాల జిల్లాలో ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల మోహంలో సంతోషం చూడాలని దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. దివ్యాంగులను జాలితో కాని దయతో చూస్తారు కానీ ప్రజా ప్రభుత్వం భాద్యతగా చూస్తోందని తెలిపారు. వికలాంగుల పట్ల ప్రభుత్వం శ్రద్ధతో, బాధ్యతతో ఉందని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పెద్ద మొత్తం లో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో మన జగిత్యాల జిల్లాలోనే మొట్టమొదటగా ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే నూతన పథకాలు ఏవైనా జగిత్యాల నుండే ప్రారంభించాలని కోరారు. దివ్యాంగులకు అన్నిరకాల సదుపాయాలు ప్రభుత్వ పరంగా, జగిత్యాల ఎమ్మెల్యే గా కల్పిస్తానని అన్నారు. అదేవిధంగా నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా శ్రమిస్తానని తెలిపారు. ఉపకరణాలు పొందే లబ్ధిదారులు కచ్చితంగా వినియోగించుకోవాలని భవిష్యత్తులో మరిన్ని అధునాతన ఉపకరణాలు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్, జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీవో లు మధుసూదన్, శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా అధికారులు, సంక్షేమ శాఖ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో విగ్రహాల కోసం ఎన్నారై విరాళం

చందుర్తి ప్రభాత వార్త:



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా మల్లన్న ఆలయంలో మేడాలమ్మ కేతమ్మ విగ్రహాలకు చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ మోతె రాములు తన తండ్రి ఓదేలు స్మరకార్థం శుక్రవారం 80 వేల రూపాయలను విరాళాలు ఆలయ కమిటీకి అందించారు, మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఇప్పటికే మోతే రాములు 10 లక్షల 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎన్నారై మోతే రాములు ను ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు అభినందించారు.

## ఈనెల 18న ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఈనెల 18న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు సభ్యులు కాయితి సాయికృష్ణ తెలిపారు ఈ మేరకు కరీంనగర్ నగరంలోని ఆర్కే హాస్పిటల్ సౌజన్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఆర్నకొండ గ్రామంలోని ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించుకుని ఉచితంగా మందులను తీసుకోవాలని కోరారు గ్రామస్తుల ను ఆరోగ్యంగా ఉంచాలని సంకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## పాలక వర్గానికి సన్మానం

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలో రజక సంఘ యూత్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ జింక రేవతి కరుణాకర్ వార్డు సభ్యులు బిజెపి జిల్లా కార్యదర్శి జింక వెంకటిని యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ యువత అభివృద్ధిలో భాగస్వాములై గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వార్డు సభ్యులు ఇంకా వెంకటి యూత్ అధ్యక్షులు పొన్నం మహేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎగదండి బాబు కుటుంబానికి బియ్యం అందజేసినట్లు ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు నీరటి సంజీవి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు యూనియన్ లో ఒక సభ్యుడు కావడంతో ఆ కుటుంబానికి భరోసాగా యూనియన్ సభ్యులు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామన్నారు. అందులో భాగంగానే బాబు కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేసి, ప్రగాఢ సానుభూతి ప్రకటించామన్నారు. ఆయన వెంట యూనియన్ సభ్యులు స్థానికులు ఉన్నారు.

## పెద్దపల్లి మున్సిపాలిటీలో 43,789 ఓటర్లు

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 43,789 ఓటర్లు ఉన్నారని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఫైనల్ ఓటర్ లిస్ట్‌ను తయారు చేసి శుక్రవారం ప్రచూరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన ప్రచురించిన 74 డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి అభ్యంతరాలు రానందున, వాటిని ఫైనల్ చేస్తూ, 74 పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఫైనల్ ఓటర్ లిస్ట్ తయారు చేసినట్లు తెలిపారు. ప్రతి వార్డుకు రెండు పోలింగ్ స్టేషన్ల చొప్పున, 5వ వార్డు, 11వ వార్డులకు 3 పోలింగ్ స్టేషన్ల చొప్పున మొత్తం 74 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో మొత్తం 43,789 ఓట్లర్లుండగా, 21,660 పురుషులు, 22,127 స్త్రీలు, ఇద్దరు ఇతర ఓటర్లు ఉన్నారని వివరించారు.

## లింగంపల్లిలో ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు

విజేతలకు జేఏసీ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



సంక్రాంతి సందర్భంగా లింగంపల్లి గ్రామంలో జేఏసీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన ముగ్గుల పోటీల్లో, యువతులు, మహిళలు పాల్గొని, సంక్రాంతి పండగ నేపథ్యాన్ని వివరించేలా ఆకర్షణమైన ముగ్గులు వేశారు . ఈ ముగ్గుల పోటీల్లో గోనెల శ్రావ్య ప్రథమ బహుమతిని, విక్కుర్తి లహరి ద్వితీయ బహుమతిని, ఆకుల ప్రవళ్య, తృతీయ బహుమతిని, ఆది మానసా చతుర్థ బహుమతిని గెలుచుకున్నారు. ఈ కార్యక్రమలో పాల్గొన్నవారికి జేఏసీ అధ్యక్షులు గడ్డం చేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు దుమాల నర్సయ్యలుపోటీల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. అనంతరం గడ్డం చందర్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ సంస్కృతిని కాపాడుతూ, చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామస్థులు ముగ్గుల పోటీ నిర్వహణను ప్రశంసిస్తూ, జేఏసీ సభ్యులను అభినందించారు.

## అమెరికా నుంచి ఫీచర్డ్ ఆర్టిస్ట్‌గా ఆహ్వానం

దేశం నుంచి ఒకే ఒక్కడు

రామగిరి, ప్రభాతవార్త:



మంథని జెఎన్‌టియులో అసిస్టెంట్ ప్రొఫెసర్, అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణకు అమెరికా నుంచి ఫీచర్డ్ ఆర్టిస్ట్‌గా ఆహ్వానం పంపించారు. ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్లోరిడా నగరంలో ఫిబ్రవరి 21, 22 తేదిల్లో జరిగే లేక్ వర్త్ బీచ్ స్ట్రీట్ పెయింటింగ్ ఫెస్టివల్లో దేశం తరఫున కృష్ణ ఒక్కరే పాల్గొననున్నారు. నిర్వాహకులు తనను ఫీచర్డ్ ఆర్టిస్ట్ గుర్తించి, ఆహ్వానించినందుకు, దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చినందుకు కృష్ణ గర్వంగా ఉందని తెలిపారు. మన దేశంలో త్రీడి ఆర్ట్స్‌ని నేర్పించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని కృష్ణ తెలిపారు. అంతర్జాతీయ కళా రంగంలో భారతీయ త్రీడీ ఆర్ట్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కృష్ణ పాత్ర అభినందనీయమని కళాభిమానులు అభిప్రాయపడుతున్నారు.



# చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కోరుట్ల నియోజకవర్గ సమస్యలు

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి, ప్రభాతవార్త:

సదర్మాట్ బ్యారేజ్ ద్వారా నియోజకవర్గం లోని చివరి ఆయకట్టు వరకు నిరందించాలని, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామానికి సదర్మాట్ బ్యారేజి ప్రారంభానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి, నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా గంగనాల ప్రాజెక్ట్‌లోకి ప్రత్యేక తూము ద్వారా నీరు అందించాలని, దీని ద్వారా నియోజకవర్గంలోని 8 గ్రామాల్లో (వేములకుర్తి, ఫకీర్ కొండాపూర్, యమాపూర్, మొగిలి పేట, సంగెం శ్రీరాంపూర్, కొత్త, పాత ధామ్రాజ్ పల్లి, ఒబులాపూర్) గ్రామాలకు సుమారుగా 8,000 ఎకరాలకు సాగునీటి లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. మల్లాపూర్ మండలంలోని గొర్రెపెల్లి చెరువు పునరుద్ధరణ, రేగుంట మాటు కాలువ, మాదాపూర్ చెక్ డ్యామ్‌తో పాటు ఇతర ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మెట్పల్లి పట్టణంలో అసంపూర్తిగా



ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పూర్తి చేయాలని, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల ను నియమించాలని, అవసరమైన వైద్య పరికరాలు అందించాలని, కోరుట్ల ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మెట్ పల్లి లో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పలు రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, కల్లూరు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు గతంలో మంజూరు చేసిన టియుఎఫ్ఐడిసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ని కోరగా.. వీటికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.

# కాంగ్రెస్‌లోకి యువత వెల్లువ

రామగుండం ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

అభివృద్ధి పనులకు ఆకర్షితులయ్యే వస్తున్నామన్న యువత

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండలం టీటీఎస్ గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**బీజేపీ, బీఆర్ఎస్ ఖాళీ..**

ప్రధానంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 30 మంది యువకులు ఆయా పార్టీలను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వీరిలో అలకుంట



మల్లేష్, ఎత్తరి సారయ్య, వేముల రాజ్ కుమార్, సాయి, లోకిని వెంకటేష్, అలకుంట రాజయ్య, సమ్మయ్య, రాపాక శ్రీకాంత్, నాగేష్, రవీందర్, అంగోత్ తావుర్య, అలకుంట నిలయ్య, ముద్దంగుల సమ్మయ్య, ఎత్తరి రాజకుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, తిరుపతి నాయక్, గోలివాడ సమ్మక్క జాతర కమిటీ చైర్మన్ గిట్ల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు

-రోడ్డు ప్రమాదం సంభవిస్తే 'గోల్డెన్ అవర్' కీలకం

-మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్

రామగిరి, ప్రభాతవార్త:




రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్లనే చాలా వరకు ప్రమాదాలు జరుగుతాయని మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ అన్నారు. దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగినపుడు 'గోల్డెన్ అవర్' అనేది కీలకమైన సమయమని పేర్కొన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లోని వీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు ఆరైవ్ ఆలైవ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ గోల్డెన్ అవర్ అనేది ప్రమాదం తర్వాత మొదటి గంట అని, ఇది చాలా కీలకమైన సమయం అని ఈ సమయంలో అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తోడ్పడాలన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటుబెల్టు తప్పకుండా పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, సీట్‌బెల్ట్ వాడకపోవడం, అతివేగం, ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుమన్, ఎస్ఐలు తాడవేణి శ్రీనివాస్, పురుషోత్తం, దివ్య, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఉమేష్, ఆర్జీ 3 సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్, వీటిసి మేనేజర్ సుజిత్ తదితరులున్నారు.

# బీఎస్ఎఫ్ జవాన్‌గా మల్కాపేట యువకుడు

-అభినందించిన గ్రామస్తులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;

మండలంలోని మల్కాపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల అజయ్ అనే యువకుడు బిఎస్ఎఫ్ జవాన్ గా ఎంపికయ్యాడు. అజయ్ బీఎస్ఎఫ్ వ్రాత



పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచి శారీరక, వైద్య పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకుని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఉద్యోగాన్ని సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు హాజయిని అభినందించారు. దేశ రక్షణ సేవలో మల్కాపేట యువకుడు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణం అని అన్నారు. అజయ్ ని యువత ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో పాలుపంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గౌడ సంఘం నాయకులు అజయ్ ని సన్మానించి అభినందించారు




## తుది పోలింగ్ స్టేషన్‌ల జాబితా విడుదల

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం పట్టణంలోని తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ టీ.మోహన్ మాట్లాడుతూ పట్టణంలోని 26 వార్డులలో పోలింగ్ స్టేషన్ ల జాబితాను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ ల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం నోటీస్ బోర్డ్ పై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ కే.నాగేశ్వరరావు, మేనేజర్ వెంకటలక్ష్మి, టిపిఒ రాజేంద్రప్రసాద్, టిపిఎస్ అశోక్, ఆర్వో అజ్మతుల్లా బేగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, జే ఏ ఓ రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని 12వ వార్డులో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షేక్ ముఖీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టిలింగం పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొన్న వందమంది మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ముఖీమ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అబ్దుల్ ఆఫీజ్, మొహమ్మద్ రైస్, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మర్కజి కమిటీ అధ్యక్షులు అక్తర్ జానీ, లతీఫ్, జమాల్, పోటు భాయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరానగర్ గ్రామపంచాయతీలో ఘనంగా ముగ్గుల పోటీలు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని నూతన గ్రామపంచాయతీ ఇందిరానగర్ గ్రామంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ పూదూరి శ్రీలత రాజకుమార్ గ్రామంలోని ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకృష్ణ ఫౌండేషన్ అధినేత ఒగుల అజయ్ ను విజేత లను ఎంపిక చేయడానికి జడ్జి గా నిర్ణయించారు. విజేతలకు గ్రామ సర్పంచ్ తో పాటు సామాజిక సేవకులు అజయ్ తనవంతుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాండవ్య నది తీరాన మాఘమావాస్య జాతర

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ప్రకృతి సోయగాలతో కనువిందు చేసే పచ్చని చెట్లు, గలగల పారే సెలయేరు, ఎత్తైన కొండలు ప్రకృతి రమణీయత ఉట్టిపడే ప్రశాంత వాతావరణంలో మాండవ్య నది తీరాన వెలసిన శ్రీ వీరాంజనేయ జాతరకు ఆలయం ముస్తాబయింది. ప్రతి ఏటా మాఘమవాస్య పర్వదినం పురస్కరించుకొని జాతర వైభవంగా జరగనుంది. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం జరిగే మాఘమవాస్య జాతరకు ఏర్పాట్లు ముమ్మారంగా సాగుతున్నాయి. ఆలయాన్ని రంగు రంగులతో అలంకరించారు.ఆలయ ప్రాముఖ్యత:భారతీయ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా సజీవ విగ్రహరూపాల కొలువైన ఈ ఆలయం కాకతీయ కాలం నాడు నిర్మించినట్లు చెబుతారు. ఈ అతి ప్రాచీన ఆలయం ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. రెండంతస్తుల రాతి కట్టడంతో శివరామ కేశవులకు నిలయమైన ఈ దేవస్థానానికి వచ్చే భక్తుల వసతి కోసం అప్పట్లోనే ఇక్కడ గదులను నిర్మించారు. ఎగువ మానేరు రెండు పాయలుగా చీలిపోయి ఆ మధ్యలో ఎత్తైన బండరాయిపై ఆలయాన్ని నిర్మించారు. 216 ఫీట్ల ఎత్తైన పెద్ద రాతి స్తంభాలతో ఆలయాన్ని నిర్మించారు. ఆలయ సముదాయంలోని దేవతా విగ్రహాలు శివాలయం ముందున్న నంది విగ్రహం నాటి శిల్పకళా చాతుర్యాన్ని చాటి చెబుతాయి. ఈ గ్రామానికి భీముని మల్లారెడ్డి పేట పేరును ప్రసాదించిన కాలం నుండి ఒక కథ ప్రచారంలో ఉంది. మహాభారత కాలంలో పంచ పాండవులు వనవాసం చేస్తూ ఇక్కడి నది పరిసర



ప్రాంతాలకు వచ్చినట్లు ఈ ప్రాంతం వారు చెప్తుంటారు. . హనుమాన్ భక్తులు ఇక్కడే మాలధారణ చేస్తుంటారు. భక్తులు స్నానం చేయడానికి ఇక్కడ ఒక గుండాన్ని అప్పట్లోనే ఏర్పాటు చేశారు. మాఘమావాస్య రోజున పరిసర ప్రాంతాల చెందిన వేలాది మంది భక్తులు ఉదయాన్నే తరలివచ్చి గుండంలో స్నానాలు ఆచరించి ఆంజనేయస్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని ప్రజలు చేసిన విజ్ఞప్తులు నేటికీ నెరవేరడం లేదు. చాలీచాలని నిధులతో గ్రామస్తులే ఆలయ కమిటీగా ఏర్పడి సేకరించిన విరాళాలతో ఆలయాన్ని అభివృద్ధి పరుస్తున్నారు. జాతర పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్దారు. పెద్ద ఎత్తున జాతరకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ జక్కు నారాయణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు మరో రెండు రోజుల ముందుగానే గ్రామంలో జాతర సందడి నెలకొని ఉంది.

# సిరిసిల్ల వార్త



# సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు



**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్న నిర్వహించారు.ఈ టోర్నీలో ఐదు జట్లు పాల్గొనగా సొడవేణి కుమార్ టీం విజేతగా నిలిచారు.రన్నర్ అప్ గా గంగుల అనిల్ టీం నిలిచారు.ఈ టోర్నీలో గెలిపించిన జట్లకు సర్పంచ్ జ్యోతి అనిల్ బహుమతులు ప్రధాన చేశారు.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నీకి సహకరించిన రామన్న పల్లె గ్రామ యువకులకు సర్పంచ్ జ్యోతి అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

సాధారణ ధూప దీప అర్చకుడు కానీ నిట్టూరి సతీష్ కుమార్ రాష్ట్ర అధ్యక్షునిగా చెప్పుకోవడాన్ని జిల్లా ధూప దీప నైవేద్య అర్చక అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ధూప దీప నైవేద్య అధ్యక్షులు వాసుదేవ శర్మ నాయకత్వంలో ధూప దీప నైవేద్య అర్చకులమంతా పనిచేస్తున్నట్లు తెలిపారు. తన కుటుంబాన్ని కూడా వదిలిపెట్టి అర్చకుల బాగోగులకై అహర్నిశలు శ్రమిస్తున్న వాసుదేవ శర్మ పై నిరాధార ఆరోపణలు చేస్తూ నిట్టూరి సతీష్ కుమార్ శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. యజ్ఞాల పేరు మీద గుర్తింపు కార్డుల మీద నువ్వు చేసిన ఆరోపణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు



చేసిన సతీష్ కుమార్ దక్షి ణ కాశీగా పేరొందిన వేములవాడకు వచ్చి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో 33 జిల్లాల అధ్యక్షులమంతా మీరున్న జిల్లాకు తరలి వస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇలాంటి నిరాధార ఆరోపణలు వాడుకోవాలని కోరారు. ఉపాధ్యక్షులు మురళి చారి, మండల కోశాధికారి విద్యాసాగర్, వేణు అయ్యగారులు పాల్గొన్నారు.

# గజ సింగవరం సర్పంచ్ జిల్లా రెడ్డి సేవా సంక్షేమ సంఘ సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం గజ సింగవరం సర్పంచ్ ఉమ్మారెడ్డి శుక్రవారం జిల్లా రెడ్డి సేవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కలసి సన్మానించారు. కార్యక్రమంలో గంభీరావుపేట మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి లతోపాటు సంఘ నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల పట్టణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు లో సురేష్ అధ్యక్షతన నిర్వహించిన బిజెపి జెండా ఆవిష్కరణను పట్టణ అధ్యక్షుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ఎర్రం విజయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదర్శ పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ ఆదర్శ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజుల బాలయ్య హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతినగర్ ఆదర్శ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. పద్మశాలి సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. అధ్యక్షుడిగా వేముల రాములు, ఉపాధ్యక్షులు వెంగళ అశోక్, దోమల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గుడ్ల విష్ణు, సహాయక కార్యదర్శి వెంకటేశం, కోశాధికారి నరేష్, డైరెక్టర్లు సత్యనారాయణ, ఆంజనేయులు, మధుసూదన్, సత్యనారాయణ, మల్లేశం, చంద్రశేఖర్ సభ్యులచే ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దూడం శంకర్, మండల సత్యం, దిడ్డి రాజు, అడ్డగట్ల మురళి, దిగంబరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేని ఆరోపణలు మానుకోవాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



:దూప దీప నైవేద్య అర్చకుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా చెప్పుకుంటున్న సతీష్ కుమార్ లేనిపోని ఆరోపణలు మానుకోవాలని జిల్లా ధూప దీప నైవేద్య అర్చక ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ధూప దీప నైవేద్య అధ్యక్షులు వాసుదేవ శర్మ నాయకత్వంలో అర్చకులమంతా కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.అర్చకుల బాగోగులకై అహర్నిశలు శ్రమిస్తున్న వాసుదేవ శర్మ పై నిరాధార ఆరోపణలు చేస్తున్న మాజీ అధ్యక్షులు సతీష్ ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సంతోష్ శాస్త్రి,సత్యనారాయ,విఠల్ శర్మ, కె. సత్యనారాయణ,వంశీ కృష్ణ,విద్యాసాగర్ లు ఉన్నారు

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**




మండలములోని సోమారంపేట గ్రామానికి చెందిన విద్యార్థిని నిత్య రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థి నిత్యను గ్రామానికి చెందిన పోరెడ్డి సుమంత్ రెడ్డి,కాచం సురేందర్ రెడ్డి,భాను శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించి,అభినందనలు తెలిపారు.కబడ్డీ సంబంధించిన కిట్ నిత్యకి అందజేస్తామని హామీ ఇచ్చారు.సోమారంపేట గ్రామానికి నిత్య రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది.ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన సర్పంచ్ కు సత్కారం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని అనంతారం గ్రామ నూతన సర్పంచుగా ఎన్నికైన వొళ్ళాల రజిత వెంకటేశంతో పాటు పాలక వర్గ సభ్యులను గ్రామ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించారు.గ్రామ అభివృద్ధికి పాలక వర్గం కృషి చేయాలనీ ఉత్సవ కమిటీ కోరింది.

# జాతర ఉత్సవానికి మేకపోతుల బండి ప్రదక్షిణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని జంగం రెడ్డి పల్లెలో జరిగే రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవములో మేక పోతుల బండి ప్రదర్శన ప్రతి ఏడాది ఆనవాయితీగా జరుగుతుంది. శుక్రవారం కూడా కేశన్న పల్లె గ్రామం నుండి మల్లి ఖార్జున కురుమ సంఘం ఆధ్వర్యంలో జాతర మహోత్సవం సందర్భంగా గుడి చుట్టూ బండ్ల ప్రదర్శనలాగే మేక పోతుల బండి ప్రదర్శన భక్తులను ఆశ్చర్య పరిచింది.

# బీజేపీ నాయకుల సంబరాలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ముంబైలో ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడముతో నాయకులు శుక్రవారం బస్సు స్టాండ్ ఆవరణలో టపాకాయలు పేల్చి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనిల్,సీనియర్ నాయకులు బత్తిని సాయి గౌడ్,మేకల మల్లేశం,అసెంబ్లీ కోకన్వీనర్ బత్తిని స్వామి,మండల నాయకులు పినికాశి అనిల్,దూది సుధీర్, తుమ్మలపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్,బాలరాజు,బెంద్రం రాజు, తిప్పర వేణి శ్రీనివాస్ ఉన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:**

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రభుత్వ విప్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా గంగిరెద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి రైతుల పండగగా గుర్తింపు పొందిందని, రైతు కష్ట ఫలితమే ఈ పండగకు మూలమని అన్నారు. రైతులు సుఖ సంతోషాలతో సమృదిద్గా ఉండాలని, మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండగ ప్రతి ఇంటికి ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకు రాఆలనని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి



ఉందన్నారు. ప్రజలందరికీ మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గంగిరెద్దుల వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

# రాయితీ పథకాలను మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో శుక్రవారం రోజున జిల్లా ఉద్యాన ,పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మామిడి తోటలను సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో దాదాపు తొంబై శాతం తోటలలో పూత రావడం జరిగింది అని తెలిపారు. చలి తీవ్రత కొంత తగ్గడం వలన పూత మొత్తం విచ్చుకుని తెల్ల పూత దశకు చేరుకుందని తెలిపారు.చాలా మంది రైతులు పూత రావడం జరిగింది అని తెలుపుతూ పలధికరణ చెందడం లేదని దిగులు చెందుతున్నారు కాబట్టి రైతులు ఓపిక తో ఎదురు చూసి వీలు అయితే తేనెటీగలను తోటలలో పెంపకం చేపట్టడం ద్వారా అధిక మొత్తంలో పలధికరణ పొందవచ్చు అని తెలిపారు. రైతులు ఇది వరకే తేనె మంచు పురుగు నివారణ కొరకు సస్యరక్షణ చర్యలు చేపట్టడం జరిగింది కావున గతం తో పోలిస్తే ఈ సంవత్సరం తేనె మంచు పురుగు ఉధృతి తక్కువగా ఉందని ఈ సమయంలో ఎలాంటి పురుగు మందులు స్ప్రే చేయకూడదని తెలుపుతూ స్ప్రే చేసినచో పూత రాలిపోయే అవకాశం ఉందని తెలిపారు పూత తక్కువ వచ్చిన తోటలలో పలదీకరణ కొరకు స్ప్రే చేయాలనుకుంటే పొటాషియం నైట్రేట్ బోరాన్ కలిపి తక్కువ ప్రెషర్ తో లేదా పొగ రూపంలో స్ప్రే చేసుకోవాలి వీలు అయినంత వరకు అధిక పూత వచ్చిన తోటలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడం ఉత్తమం అని తెలిపారు.అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా తేనెటీగల పెంపకం కొరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు తేనెటీగలు తోటలలో పెంచుకోవడం వలన అధిక మొత్తంలో పలదీకరణ చెందడంతో పాటు రైతులకు తేనె ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. వీటికి



గాను తేనెటీగలు సరఫరా చేసే కంపెనీలు, తేనె కొనుగోలు చేసే కంపెనీలు అందుబాటులో ఉన్నాయి అని ఈ పథకం లో ఒక్కో రైతుకు గరిష్టంగా యాబై పెట్టెల తేనేటిగలపై ఒక లక్ష ఇరవై వేల వరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు.దీనితో పాటు మామిడి కాయలపై తేనె మంచు పురుగు,దోమ,తామర పురుగులు,సొన కారుట,మసి,మంగు తెగులు నివారణకు యాబై శాతం రాయితీ పై ఫ్రూట్ కవర్లు సరఫరా చేస్తున్నామని తెలిపారు ఒక్కో ఫ్రూట్ కవర్ ధర రెండు రూపాయలు ఉంటుందని రైతులు కావలసినన్ని కవర్లు కొనుగోలు చేసుకొని దరఖాస్తు తో పాటు బిల్ సమర్పించినచో ఒక్కో ఫ్రూట్ కవర్ కు గాను ఒక రూపాయి చొప్పున రైతు ఖాతాలో జమచేయబడునని తెలిపారు.జిల్లాలోని రైతులు అందరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అధిక ,నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ ఏ.అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## తాళ్ల ధర్మారంలో సంక్రాంతి పండుగ సంబరాలు

### బాల బాలికలకు ఆటల పోటీల నిర్వహణ

### -గ్రామ యువ సర్పంచ్ చల్ల వినోద లక్ష్మణ్

**బీర్ పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని తాళ్ళ ధర్మారం గ్రామంలో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువ సర్పంచ్ వినోద వినూత్నంగా ఆలోచించి గ్రామంలోని బాలురకు బాలికలకు మొబైల్ ఫోన్ వలన జరిగే పర్యావసనాలను తెలియజేసి మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించారు. బాలురకు క్రికెట్ లీగ్ , బాలికలకు కబడ్డీ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పిల్లల ఆటల పోటీలతో గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా యువ సర్పంచ్ వినోద లక్ష్మణ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే సంబరాల పండుగ అని గ్రామంలో రైతులకు ఆనందాన్ని పంచే పండుగ ఆని సంక్రాంతి సంబరాలు ప్రతి ఇంట అంబరాన్ని అంటాయని ప్రతి ఇంట ఆనందాల హరివిల్లు వెల్లి విరిచాయని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలో పండుగ వాతావరణం తీసుకరావడంతోపాటు చిన్న పిల్లలకు బాలురకు బాలికలకు ఆటల పోటీలు నిర్వహించిన గ్రామ సర్పంచును గ్రామ ప్రజలు అభినందనలతో ముంచేత్తరు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్ల వినోద,లక్ష్మణ్,ఉప సర్పంచ్ బత్తుల పద్మ ,రాజేష్ వార్డ్ మెంబెర్స్ శేఖర్. జగదీష్. నర్సింగ్. మరియు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తపస్ రాష్ట్ర అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర అధ్యక్షులుగా వోడ్నాల రాజశేఖర్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణిప్రవీణ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలువగా.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి మరియు నూతనంగా ఎన్నికైన తపస్ జిల్లా అధ్యక్షులు మరియు కార్యవ ర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తపాస్ జిల్లా అధ్య క్షులు బోయినపల్లి ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్, రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్ రావు, బోనగిరి దేవయ్య, జిల్లా బాధ్యులు దండే గోవర్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరణ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లాలో ఈనెల 28 నుంచి మోడల్ స్కూల్ ప్రవేశం కోసం దరఖాస్తుల స్వీకరణ జగిత్యాల జిల్లాలోని 13 మోడల్ స్కూళ్ కలవు. ఈ మోడల్ స్కూల్ లో 6తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసంఈనెల 28 నుంచి వచ్చే నెల28వ తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఈవో రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్లోసమర్పించాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్19న నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులుగడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పత్రికా ప్రకటనతో కోరారు.

# జగిత్యాల వార్త

## సిపిఎల్ విజేతలకు బహుమతులు అందజేసిన మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ చలిగల్‌లో నిర్వహించిన చెలిగల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా,మానసిక వికాసానికి కులమతాలకు అతీతంగా మైత్రి భావనను పెంపొందించడానికి తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. చలిగల్ గ్రామం మొదటి నుండి అన్ని రకాల క్రీడల్లో చురుకుగా ఉంటుందని కొనియాడారు.శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ఆరంభంలోనే జగిత్యాల ప్రాంత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చలిగల్ వద్ద150 ఎకరాలను వ్యవసాయ ప్రదర్శన క్షేత్రం కోసం కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.పొలాస పరిశోధన క్షేత్రం, చలిగల్ ప్రదర్శన క్షేత్రం రెండూ రైతాంగ ప్రయోజనాల కోసమే ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులుగా ఉన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ లేదా అంతర్జాతీయ స్థాయి నివాస విద్యాలయాల ఏర్పాటుకు చలిగల్ ప్రదర్శన కేంద్రం అనువైనదని,ఈ విషయం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని ఆయన వివరించారు.వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేలా చలిగల్‌లో పండ్ల మార్కెట్ ఏర్పాటు చేసుకున్నామని,భవిష్యత్తులో మరిన్ని విద్యాలయాలు,కేంద్ర విద్యాలయం లేదా కృషి విజ్ఞాన కేంద్రం వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రన్నర్ ఆఫ్ విజేతలకు బహుమతులు అందజేసి క్రికెట్ ప్రీమియర్ లీగ్ స్పాన్సర్లకు ముఖ్య అతిథులకు సాలువాతో సత్కరించారు.

## వయోవృద్ధులకు టాస్కా ఆసరా

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోధికుల సంరక్షణ చట్టం పై జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 36 మంది సీనియర్ సిటీజేన్ల ను మెమోంటోలు,శాలువాలతో సన్మానించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలపై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జీ.ఆర్.దేశాయ్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శులు బొబ్బటి కరుణ,కే.సత్యనారాయణ, ఎమ్.డి. యాకూబ్,నాయిని సంజీవ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,ఉమ్మడి జిల్లా యువజన జేఏసీ అధ్యక్షుడు ధోనూరి భూమాచారి మహిళా జేఏసీ అధ్యక్షులు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఈనెల 20న ఇసుక బహిరంగ వేలం...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి, కొండపాక, హిమ్మత్ నగర్ గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేని ఇసుక డంపులను స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి సీజ్ చేశారు. అట్టి ఇసుకను తదుపరి చర్యల నిమిత్తం తహశీల్దార్ కు అప్పగించగా, పై మూడు గ్రామాలలో 34 ట్రాక్టర్ ట్రిప్పులుగా ఉంచారు. ఆ ఇసుక ఈనెల 20న మండల తహశీల్దార్ కార్యాలయంలో బహి రంగ వేలం నిర్వహించబడుతుందని, ఆసక్తి గల వారు ఒక ట్రిప్పుకు 1800 రూపాయలు ధరావతు చేసి వేలం పాటలో పాల్గొనాలని మండల తహశీల్దార్ డి. రాజమల్లు శుక్రవారం తెలిపారు.

## మానేరు వాగును పరిశీలించిన ఏసిపి మాధవి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఇప్పలపల్లి మానేరు వాగులో ధ్వంసమైన వ్యవసాయ



బావులు, మోటార్లను శుక్రవారం హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ తిరుపతి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల చెరువులు, వాగులను ఆక్రమిస్తూ వ్యవసాయ బావులను పూడ్చిపెట్టిన ఆరోపణల నేపథ్యంలో ఆయన విచారణ చేపట్టారు. పలువురిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో వీణవంకలో భయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మండల పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. దొంగతనాల కట్టడికి పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ అధికారి ఆవుల తిరుపతి వెల్లడించారు. నేరాళ్ల ఆట కట్టించేందుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల్లో తక్షణమే సిసి కెమెరాల (మూడో కన్ను) ఏర్పాటుకు చొరవ చూపాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. గ్రామాల ముఖద్వారాలు, ప్రధాన కూడళ్ల వద్ద కెమెరాలు ఉంటే నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చని తెలిపారు. నేరాల నివారణలో సాంకేతికత కీలకమని, దీనివల్ల భవిష్యత్తులో దొంగతనాలను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. పోలీసులతో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరుగుతున్న వారు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏదైనా ఆపద, అనుమానం వస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని సూచించారు. పోలీసులు, ప్రజలు సమన్వయంతో పని చేసినప్పుడే నేరాలను పూర్తిగా అదుపు చేయగలమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి గ్రామ భద్రతలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు.

## నేడు హుజురాబాద్ జిల్లా సాధన కోసం నిరాహార దీక్ష

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ కేంద్రంగా జిల్లా సాధన కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ శనివారం హుజురాబాద్ పట్టణంలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు హుజురాబాద్ జిల్లా సాధన సమితి జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం అన్నారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని విఎల్ఆర్ గార్డెన్ లో జిల్లా సాధన కోసం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకు జిల్లా సాధన కోసం జేఏసిగా ఏర్పడి పోరాటం చేస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో, మేధావులతో, విద్యావంతులతో, అన్ని వర్గాల ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళుతున్నట్లు ఆయన తెలిపారు. శనివారం జరిగే నిరాహార దీక్షకు హుజురాబాద్ సైదాపూర్, శంకరపట్నం, వీణవంక, ఇల్లంతకుంట, జమ్మికుంట, కమలాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, టేకుమట్ల, వావిలాల మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



## బూత్ స్థాయి పటిష్టంగా ఉంటేనే పార్టీకి బలం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

మానకొండూరు, ప్రభాతవార్త:

బూత్ స్థాయి పటిష్టంగా ఉంటేనే బిజెపి పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి



జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ మానకొండూరు మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ మండల కార్యశాల కార్యక్రమం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ బూత్ పటిష్టంగా ఉండడం వల్ల రాబోయే మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీల ఎన్నికల్లో గెలుపు దిశగా పని చేయాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, మండల నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్జులు భూత అధ్యక్షులు పాల్గొన్నారు

## మహారాష్ట్రలో బిజెపి విజయం పై సంబరాలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి, మిత్రపక్షాల కూటమి ఘన విజయం సాధించడం పట్ల శుక్రవారం జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో బిజెపి నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశవ్యాప్తంగా అన్ని రకాల ఎన్నికల్లో విజయం సాధిస్తుందని అన్నారు. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు రెండు మోసం చేశాయని, వీటికి బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రేపు తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ల అభివృద్ధిని చూసి, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని, అవినీతి రహిత పాలన బిజెపి పార్టీకి మాత్రమే సాధ్యం అవుతుందని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాకూర్, బచ్చు శివన్న, పల్లెపు రవి, ఇటుకాల స్వరూప, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఈశ్వర్, పత్తి జనార్ధన్ రెడ్డి, ఆకుల పోచయ్య, తిరుపతి, పొనగంటి రవి, గుర్రం పరుశురాం, గట్టు రాకేష్, ఆవాంచ వెంకటేష్, హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్లు పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన :

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామపంచాయతీ పరిధిలో నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది అనిల్ కుమార్ హాజరై నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం హైకోర్టు న్యాయవాదిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకోద శ్రీనివాస్, లెక్చరర్ తుడిచెర్ల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, ఆరెల్లి వెంకటేష్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత సహా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో భారీగా చేరికలు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించనున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్



రావు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపల్లి వెలిచాల ప్రజా క్యాంపు కార్యాలయంలో రాజేందర్ రావు సమక్షంలో రేకుర్తి నుంచి బీఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన రేకుర్తి డివిజన్ తో పాటు పరిసర ఐదారు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని తెలిపారు. కలిసికట్టుగా అందరం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని, నగరానికి కావలసిన నిధులు మంజూరు చేయించుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంప్ కార్యాలయంలో గురువారం సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా



నిర్వహించారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో అలంకరించగా, సిబ్బంది పండుగ వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన పర్వదినమని తెలిపారు. వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాధాన్యతను ఈ పండుగ ప్రతిబింబిస్తుందన్నారు. అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల మధ్య ఐక్యత మంచి వాతావరణం పెంపొందించేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అపరశబరమలైలో.. మకరజ్యోతి దివ్యదర్శనం..

## అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన జమ్మికుంట..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపరశబరిమలైగా పిలువబడే కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం రాత్రి శబరిమలై కొండల్లో దర్శనమిచ్చే "మకరవిలక్కు" మకరజ్యోతి దర్శనం కాగా, జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో మకరజ్యోతి పర్వదినం సందర్బంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 5గంటలకు గణపతిహోమం, నవవిద అభిషేకంలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి అభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు మూడు అభరణాల పెట్టేలను శిరస్సు పై ఉంచుకుని మేళాతాళాలతో అయ్యప్ప స్వామి సన్నిదానానికి చేర్చారు. ఏడు వారాల అభరణాలను ఆలయ ప్రదాన పూజరి గుడవర్తి శ్రీనవాసశర్మ, సహాయ అర్చకులు ప్రే:శర్మలు సర్వంగా సుందరంగా పచ్చల హారాలు స్వామివారికి అలంకరించడంతో దీపాల కాంతుల్లో దేదివ్యమానంగా వెలిగిపోతున్న తరుణంలో ఆలయానికి తూర్పుదిశలో స్వామివారికి 10కిలోల ముద్ద కర్పూరాన్ని వెలిగించి, స్వామివారికి జ్యోతి దర్శనం మూడు సార్లు ఇవ్వగా, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి 40వసారి అఖండ దీక్షలో జ్యోతి దర్శనం వరకు ఉండి స్వామివారికి కర్పూర హారతి ఆలయం నుండి అందించారు. ఆలయానికి మాలలు ధరించిన వందలాది మంది అయ్యప్ప స్వాములు గురుస్వాములు, అయ్యప్ప భక్తులు అశేశంగా తరలివచ్చి జ్యోతి దర్శన సమయంలో ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప.. అన్న శరణుఘోషతో దిక్కులు పిక్కటిల్లేలా జమ్మికుంట పట్టణం మారుమ్రోగిపోయింది. అనంతరం అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని పల్లకిలో ప్రతిష్టించి సప్తవర్ణాల పుష్పాలతో అలంకరించి పల్లకిసేవ నిర్వహించిన తీరు భక్తులను అబాలగోబాలాన్ని సృష్టించింది. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారి పల్లకిని మోసి పరవసించిపోయారు. స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మామిడాల మనోహర్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఓలాల్ల జగదీశ్వర్ గురుస్వామి, ఓగ్గు రమేష్ గురుస్వామి, సామాల ప్రతాపరెడ్డి గురుస్వామి, వెంకట్‌రెడ్డి గురుస్వామి, దామోదర్ గురుస్వామి, ఎల్లారెడ్డి గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, సదానందం గురుస్వామి, మురళి గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, అడ్వాల శ్రీధర్ గురుస్వామిలతో పాటు వందలాది మంది అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల అరెస్టులు అప్రజాస్వామికం..

### కలాలకు సంకెళ్లు.. వద్దు.. వద్దు..

### తీవ్రంగా ఖండించిన ప్రెస్‌క్లబ్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

భారత గడ్డపై పుట్టిన ప్రతిపౌరుడు భారత చట్టానికి లోబడి జీవించాల్సిందే ఈ దేశంలో చట్టం ఎవరికి చుట్టం కాదని, రాజకీయ పార్టీల నాయకులు పదే పదే అంటుంటారు. ప్రజాస్వామ్యంలో నాలుగోవ స్థంబమైన మీడియా హక్కులను పాలక ప్రభుత్వాలు అర్దరాత్రి అరెస్టుల పేరిట హరిస్తున్నాయని కలాలకు సంకెళ్లు వద్దు.. వద్దుఅని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కాగితపు రాములు, ప్రధాన కార్యదర్శి కామని రవీందర్‌లు తీవ్రంగా ఖండించారు. ప్రింట్‌మీడియా అయిన, ఎలక్ట్రానిక్ మీడియా అయిన ఎద్దైన అధారాలు దగ్గర ఉంటేనే వార్తలను ప్రచరితం చేస్తాయని.. ప్రసారం చేస్తుందని వారు తేల్చిచెప్పారు. పాలక ప్రభుత్వం ఎదో విధంగా మీడియా గొంతును నొక్కే ప్రయత్నాలు చేస్తుందని, అలాంటి ప్రయత్నాలను సహించబోమని ప్రెస్‌క్లబ్ హెచ్చరించింది. ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారిపై అధారాలు ఉంటే చట్ట నియమనిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలే తప్ప.. హైద్రాబాద్ రాజదాని నగరంలో జర్నలిస్టుల ఇండ్ల తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేసేటప్పుడు కనీస నియమనిబంధనలు పాటించకుండా 41ఎసిఆర్ పిసి చట్టం ప్రకారం ముందస్తు నోటిసులు ఇచ్చి విచారణ సహకరించాలని కోరాలే



తప్ప.. ఎలాంటి సమాచారం లేకుండా అర్దరాత్రి ఇండ్లపై పడి అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని రాములు, రవీందర్‌లు తీవ్రంగా దుయ్యబట్టారు. జర్నలిస్టులు దొంగలు కారని, కూనికోర్లు కారని, పోలీసుల కళ్లుకప్పి తిరిగేవారు కాదని, అలాంటప్పుడు అర్దరాత్రి అరెస్టుల వెనుక ఆంతార్యమేమిటని ప్రెస్‌క్లబ్ ప్రశ్నించింది. పాలక ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యన వారిధిగా, సారధిగా వ్యవహరిస్తున్న మీడియాను కట్టడి చేయడం రాజ్యాంగ ఉల్లంఘనేనని ప్రెస్‌క్లబ్ అభిప్రాయపడింది. సమాజంలోని లోపాలను ఎత్తిచూపే జర్నలిస్టులకు రక్షణ కల్పించవల్సిందిపోయి. వారినివేదించడం ప్రభుత్వ అప్రజస్వామిక విధానానికి నిదర్శనమని ప్రెస్‌క్లబ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సీనియర్ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వారిని భేషరతుగా విడుదల చేయాలని ప్రెస్‌క్లబ్ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై తక్షణమే జోక్యం చేసుకుని అరెస్టైన జర్నలిస్టులను విడుదల చేయాలని రాములు, రవీందర్‌లు డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## సంక్రాంతి అల్లుడా.. మజాకా..

### 158రకాల వంటకాలతో విందు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చీ*

సృష్టిలో తల్లిదండ్రులు సంపాదించి పెట్టిన ఆస్తిపాస్తులైన ఉండాలి.. అత్తగారింటి సొమ్మైన బాకీ ఉండాలి అంటారు పెద్దలు.. ఏదిఎమైనప్పటికి నోముకున్న వారి బురేలు.. నోచుకున్నవారే కదా తినేది. ఇక్కడ దీనినే " దానే.. దానేపే.. లికాహై.. కానే వాలేకా నామ్.. " అని ఉర్దూలో సామెత చెప్పనట్టుగా సంవత్సర క్రితం కొత్తగా పెళ్లి చేసుకున్న అల్లుడు కూతురు సంక్రాంతి పండుగకు అత్తారింటికి వస్తే.. అల్లుడికి జరిగిన రాచమర్యాదలు అంటే ఇలా ఉంటాయని ఋజువు చేసారు. ఆ సంక్రాంతి అల్లుడికి 158 రకాల పిండి వంటకాలు చేసి విందు ఇచ్చిన సంఘటన గురువారం సంక్రాంతి పర్వదినాన ఆంధ్రప్రాంతంలోని తెనాలిలో జరగడంతో తెలంగాణ గడ్డపై సంక్రాంతి వంటకాల సంబరాలు ఇన్ని విధాల ఉంటాయా..? అని తెలంగాణ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. తెలంగాణలో కొత్తగా అల్లుడు కూతురు ఇంటికి వస్తే.. చేతనైన పిండివంటకాలు చేసి.. కోడిపుంజును కోసి, పొట్టెలు మాంసం తీసుకువచ్చి గుమగుమలాడే విదంగా వంటకాలు చేసి దానికి తోడుగా కల్లు, బీరు, బ్రాండి, విస్కీలు విందులో ఉంటేనే తెలంగాణ ఘాటు అంటారు. ఆంధ్రకు తెలంగాణకు ఉన్న



వంటకాలలో ఇంత తేడా ఉంటుంది. ఏదిఎమైనప్పటికి నోముకున్నోడి అప్ప.. నోచుకున్నోడు తిన్నట్టు.. అత్తగారింటి సొమ్ము అల్లుడికి బాకీ ఉండాలంటే ఇదేనేమో మరి.

## మినీ థియేటర్ల ద్వారా రోడ్డు భద్రత పై అవగాహన

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ లోని ప్రైవేట్ మినీ థియేటర్ ద్వారా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగిందని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాలపై అత్యంత ప్రభావం చూపే రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు వివిధ రూపాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతకు సంబంధించిన లఘు చిత్రాలను, ప్రకటనలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులపై, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపే వీడియోలు, సినిమా అయిపోయిన తర్వాత వాహనదారులు వెళ్లేటప్పుడు, పార్కింగ్ సిబ్బంది ద్వారా హెల్మెట్ ధరించమని సూచించడం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించిన వారిని గుర్తించి హెచ్చరించడం వంటివి చేయవచ్చని అన్నారు. రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు రోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేనని, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్లాలని సూచించారు. స్కూల్ ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## జమ్మికుంట ప్రభుత్వ కార్యాలయాలకు ఆలయ ఫౌండేషన్ చేయూత

### -- బెంచీల పంపిణీ

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ప్రజల సౌకర్యార్థం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా జమ్మికుంటలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయాలకు



ఆలయ ఫౌండేషన్ బెంచీలను విరాళంగా అందజేసింది. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సూచనల మేరకు, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుణసాగర్ ఆధ్వర్యంలో ఈ బల్లలను అందజేశారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలు, రైతులు వేచి ఉండే సమయంలో ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేవలం బెంచీలే కాకుండా, ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి సేవా కార్యక్రమాలనైనా ఆలయ ఫౌండేషన్ నిరంతరం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహశీల్దార్ వెంకట్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, ప్రముఖులు సలీం, భాస్కర్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఫౌండేషన్ చేస్తున్న సాయాన్ని ఎమ్మార్వో వెంకట్ రెడ్డి అభినందించారు.

## హుజూరాబాద్ మున్సిపల్ తుది జాబితా విడుదల

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

త్వరలో జరగనున్న హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల కోసం రూపొందించిన ఓటర్ల తుది జాబితాను శుక్రవారం విడుదల చేసినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలు - 2026 పురస్కరించుకొని ఎన్నికల సంఘం సూచనల మేరకు వివిధ దరఖాస్తులు అనంతరం మార్పులు, చేర్పుల తర్వాత తుది జాబితాను, పోలింగ్ బూతుల వివరాలను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టిపిఓ అభినవ్, టిపిఎస్ ఎన్. అశ్వినీ గాంధీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





# విశ్వభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి సందడి

### భీమునిపట్నంలో ముగ్గుల పోటీలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భీమునిపట్నం కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు, ఎన్‌టీపీసీ కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో 32వ డివిజన్ ఇంచార్జ్ ముచ్చకుర్తి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విశ్వభారతి విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో భీమునిపట్నం ప్రాంతానికి చెందిన వందకు పైగా మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులతో ప్రాంగణాన్ని అలంకరించారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ పాల్గొనిన బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరిచిన తొలి ఆరు మహిళలకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుష్ప సినిమా నటుడు కేశవ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని మహిళలు సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతోనే సంక్రాంతి సందర్భంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, తమ విద్యాసంస్థను ఈ కార్యక్రమానికి వేదికగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడిగే భరత్ గౌడ్, బొంతల రాజేష్, పెండ్యాల మహేష్, ఈదునూరి మల్లేష్, మురళి తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా సంధ్యారాణి, మాజీ కార్పొరేటర్ కవితా రెడ్డి వ్యవహరించారు.

## క్రీడలు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయి

### -కాచాపూర్‌లో మొదలైన క్రికెట్ పండుగ

జూలపల్లి,ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు ఒక అద్భుతమైన వేదిక అని కాచాపూర్ సర్పంచ్ వెంట కావేరి కిషోర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కాచాపూర్ గ్రామంలో క్రీడా పండుగ మొదలైంది. యువతలో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను సర్పంచ్ పెంట కావేరి కిషోర్, ఉప సర్పంచ్ దాడి మనోహర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, అవి శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో తోడ్పడుతాయి అని అన్నారు. ఆటలో గెలుపోటములు సహజమని, కానీ ఆడేటప్పుడు ప్రదర్శించే క్రీడా స్ఫూర్తి అన్నింటికంటే ముఖ్యమైన యువతకు దిశా నిర్దేశం చేశారు. క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేయడం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని క్రీడలే సరైన మార్గమని, ఇది వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని వివరించారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం అవసరమని తెలిపారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా మద్యం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం టోర్నమెంట్ లో పాల్గొన్న ఆరు జట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు పల్లె సంజీవ్, గండు దుర్గ ప్రణయ్, మాజీ ఎంపీటీసీ కాసర్ల రాజ్ కుమార్, పెంట కొండయ్య, పెంట కనుకయ్య, బైరెడ్డి సాగర్, పెద్దలు, యువకులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గోనారు.

## 19వ డివిజన్‌లో స్వీట్ బాక్సుల పంపిణీ

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ అల్లూరు, సంతోష్ నగర్, శ్రీపాద కాలనీ, ఇందిరా నగర్‌లలో దాదాపు 100 కుటుంబాలకు మాజీ కార్పొరేటర్ బాదె అంజలి దేవి ఆధ్వర్యంలో స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. సంక్రాంతి పండగను ఇంటిల్లి పాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. అభివృద్ధే లక్ష్యంగా గత 5 సంవత్సరాల పాలన కొనసాగించామని, మరోసారి కార్పొరేటర్‌గా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీహరి, బానవేన రవి గౌడ్, పోతుల రాజమల్లు, బాదె శ్రీనివాస్, బాదె రమాకాంత్, దాసరి విష్ణు, జంజర్ల వినయ్ తదితరులున్నారు.



## సమ్మక్క సారలమ్మ జాతర పనులు ప్రారంభం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి పెద్దరా తు పల్లి మీర్జంపేట గ్రామాలలో ఈనెల 28 29 30 తేదీలలో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరల పనులు గురువారం ప్రారంభించినట్లు మండల మాజీ అధ్యక్షుడు గోపగాని సాయ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా పెగడపల్లి లోని హుస్సేన్య వాగు దగ్గర జరిగే జాతరకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చూస్తామని ఆయన తెలిపారు కరెంటు త్రాగునీరు బస్ సౌకర్యం ఇంకా ఇతర సౌకర్యాలకు భక్తులకు అందిస్తామని ఆయన తెలిపారు మీర్జంపేట జాతరకు వెళ్లే రహదారి బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు రోడ్డు నిర్మాణానికి నికి కృషి చేసిన ఎమ్మెల్యే విజయరామరావుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు స్థానిక సర్పంచ్ ఆరెల్లి రమేష్ ఉప సర్పంచ్ పతి శ్రీనివాస్ రెడ్డి జాతర కమిటీ సభ్యులు కొండ శ్రీనివాస్ గొడుగు రాజ కొమురయ్య సుంకం మల్లారెడ్డి చలిగంటి రామచంద్రం తదితరులు ఉన్నారు.

## ఇది మన హక్కు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల హక్కులపై అవగాహన కల్పించడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖనిలో ఖిఇది మన హక్కుఖి సమాచార పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాన్యుల గొంతుకగా నిలుస్తూ, సమాచార హక్కు చట్టం పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ఇటువంటి పత్రికల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఎడిటర్ వడ్లకొండ మహేందర్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, పెద్దపల్లి జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల మహేష్, శ్రీ చైతన్య గ్లోబల్ ఎడ్జ్ హైస్కూల్ ఏవో సందీప్, పలువురు కాంగ్రెస్ నాయకులు మరియు పత్రికా సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మండల కేంద్రంలో పెద్దమ్మ బోనాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ బోనాలను ఘనంగా జరుపుకున్నారు ఈ పండుగకు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలతో మండలం లోని ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరారు మహిళలు బోనాల సందర్భంగా డప్పు చప్పుల శివ సతుల మధ్య బోనాలతో పెద్దమ్మ గుడికి వెళ్లి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగార్ రమేష్ ఉప సర్పంచ్ గోలి సుధాకర్ స్థానిక వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షురాలు జూకంటి శిరీష ముదిరాజ్ కులస్తుల అధ్యక్షుడు రానావేనా శ్రీనివాస్ అంజనీపుత్ర ఎస్టేట్ చైర్మన్ పిల్లి రవి లతోపాటు మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మావో నేత రాజిరెడ్డితో పాత మిత్రుల భేటీ

### -పలకరించుకున్న పూర్వ సహచరులు

### -అంతర్గాం మండలంలో మర్యాదపూర్వక కలయిక

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఉద్యమ కాలం నాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ.. ఒకప్పటి



సహచరులు ఒకచోట చేరారు. ఈ ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేసిన మాజీ నక్సలైట్ నేత కంకణాల రాజిరెడ్డిని శుక్రవారం పలువురు మాజీ మిత్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్గాం మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో జరిగిన ఈ భేటీలో పలువురు మాజీలు పాల్గొని ఒకరి క్షేమ సమాచారాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన మాజీ నక్సలైట్ బరపాటి లచ్చన్న, బొంపల్లికి చెందిన కొలిపాక రమేష్, నంది మేడారం గ్రామానికి చెందిన పోలం రాజయ్య తదితరులు రాజిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా గతంలో తాము పనిచేసిన రోజులను, నాటి సామాజిక పరిస్థితులను వారు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం సామాన్య జీవనం గడుపుతున్న తమ యోగక్షేమాలను చర్చించుకున్నారు. పాత మిత్రుల కలయికతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది.

## ఉద్యోగుల భద్రతకు తగు చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి జీవన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల అమలుతోపాటు, క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల ప్రధాన బాధ్యత అయినటువంటి పారిశుద్ధ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే మల్టీ పర్పస్ శానిటైజేషన్ వర్కర్ ల భవిష్యత్కు భరోసా కల్పించేందుకు ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటుతోపాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు తగు చర్యల తీసుకోవాలనిరాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలక మండళ్లకు, సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 277 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయటంపట్ల మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను ఆశీర్వదించిన వేద పండితులు.

## ఆలయ నిర్మాణం కోసం వినతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం తన స్వగ్రామం ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి రాగా ఆయనను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు బిట్కూరి నవీనాచారి బిట్కూరి గోపాల్ ఆచారి లు సత్యం స్వగృహంలో ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించారు.అర్చకులతో వెళ్లిన ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ మరియు ఆలయ అర్చకుల ద్వారా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే సత్యంతో మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీకమాసంలో జరిగే శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవ వేడుకల రోజున "పాత కోరుట్లపేట వేణుగోపాల స్వామి గోవిందా" అంటేనే రథం కదులుతుందని కోరుట్లపేటకు, ఎల్లారెడ్డిపేటకు శ్రీ వేణుగోపాల స్వామికి చాలా అనుబంధం ఉందని సత్యం కు వివరించారు.దీంతో వెంటనే ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి ఒకసారి ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణం పై దృష్టి సారించాలని ఇది తను పుట్టి పెరిగిన మండలంలో ఉందని వెంటనే ఆలయాన్ని సందర్శించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఎమ్మెల్యే సత్యం ఆదేశించారు.

# మల్యాల వాట్సాప్ గ్రూప్ ల్లో ఫేక్ లింకుల చక్కర్లు

మల్యాల /ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ రోజు మల్యాల మండలంలో పలు వాట్సాప్ గ్రూపులో ఫేక్ లింకులు ప్రజలు ఆందోళన కలిగించాయి, అనేక గ్రూపుల్లో 5000 నిజంగానే వచ్చాయి మీరు ట్రై చేయండి అంటూ లింకులతో గ్రూపుల్లో చక్కర్లు కొట్టాయి,, ఈ లింకులు అత్యంత ప్రమాదకరమని ఫోన్ హ్యాక్ కావడం కాకుండా, వ్యక్తిగత సమాచారం తోపాటు బ్యాంక్ అకౌంట్ లో సొమ్ము కూడా పుల్లగొట్టే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందారు, గుర్తుతెలియని వ్యక్తులకు కూడా గ్రూపుల్లో చేర్చరాదని,,సైబర్ నెరగాళ్లు నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగ సందర్భంగా ఎందరో శుభాకాంక్షలు తో పాటు లింక్ మెసేజ్ లు కూడా వస్తుంటాయి, దీన్ని ఆసరా చేసుకుని సైబర్ కేటుగాళ్లు ఫేక్ లింకులను వాట్సాప్ గ్రూపులో పెట్టే అవకాశం ఉందని పోలీసులు కూడా హెచ్చరికలు జారీ చేశారు, సాధ్యమైనంత వరకు గుర్తుతెలియని వ్యక్తుల లింకులను ఓపెన్ చేయవద్దని, ఏపీకే , తో పాటు ఎక్స్ వై జెడ్ పేరుతో కూడా లింకులు వస్తున్నాయని నీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు,

# 18 న యువజన కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

## చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు కృష్ణా రెడ్డి

మల్యాల /ప్రభాతవార్త



ఈనెల 18న ఆదివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి చొప్పదండి చొప్పదండి నియోజకవర్గం ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి రానున్నట్లు చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్మ కృష్ణారెడ్డి తెలిపారు, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన వారితో పాటు, రాబోయే ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అంశాలపై కార్యకర్తలతో నాయకులతో సమీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు, ఇట్టి సమావేశానికి చొప్పదండి నియోజకవర్గం వర్గ పరిధిలోని ప్రతి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి , పార్టీ అభ్యర్థుల విజయానికి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు,

# కొండగట్టు గౌడ నిత్యాన్నదానం సత్రం అభివృద్ధి కమిటీ ఎన్నిక

మల్యాల/ ప్రభాత వార్త



మల్యాల మండలం కొండగట్టు గౌడ నిత్యాన్నదానం సత్రం అభివృద్ధి కమిటీని శుక్రవారం ఏక గ్రీవంగా నియామకం చేసినట్లు ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ట్రస్ట్ గౌరవ చైర్మన్ గా గంధమల్ల రాములు గౌడ్ (హైదరాబాద్ ), వైస్ చైర్మన్ లుగా బుర్ర అంజయ్య గౌడ్ (కొండగట్టు ),గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ (జగిత్యాల ),జనరల్ సెక్రటరీ గా మడ్డి శ్రీనివాస్ గౌడ్ (గుండి ), ట్రెజరర్ గా గొల్లపెల్లి వెంకట రమణ గౌడ్ (జగిత్యాల ),అధికార ప్రతినిధి గా దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ (సర్పంచ్ బూరుగుపల్లి ), జాయింట్ సెక్రటరీలుగా కోల రాజేశం గౌడ్ (కొండగట్టు )బుర్ర జలందర్ గౌడ్ (చల్ గల్ )గొల్లపెల్లి సత్యం గౌడ్ (జగిత్యాల )అబ్బూరి మల్లేశం గౌడ్ (చల్ గల్ ),ప్రచార కార్యదర్శులుగా కోరెపు శ్రీకాంత్ గౌడ్ (నిజామాబాద్ )మాచెర్ల భాస్కర్ గౌడ్ (బూరుగుపల్లి )బుర్ర ప్రమోద్ గౌడ్ (చల్ గల్ ), లీగల్ అడ్వైజర్లుగా ఆమిదాల కరుణాకర్ గౌడ్ (హైదరాబాద్ )దూలం తిరుపతి గౌడ్ (కరీంనగర్ ),ముఖ్య సలహాదారులుగా కరబూజ శ్రీనివాస్ గౌడ్(మల్యాల) మద్రపెల్లి నారాయణ గౌడ్ (ఇటిక్యాల) ఉత్కం సాయగౌడ్ (ఇటిక్యాల )డాక్టర్ ఎస్ సురేష్ గౌడ్ (కరీంనగర్ )డాక్టర్ బుర్ర ప్రశాంత్ కుమార్ గౌడ్ (జగిత్యాల ),ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఏపూరి పర్శరాం గౌడ్ (సర్పంచ్ కల్లెడ)మూల శ్రీనివాస్ గౌడ్ (మండల గౌడ సంఘం అధ్యక్షులు బుగ్గారం) బాలగోని మల్లేశం గౌడ్ (కరీంనగర్ )తాళ్ళ రాజశేఖర్ గౌడ్ (మల్యాల )గుర్రం మహేష్ గౌడ్ (మత్యంపేట )మంద సాగర్ గౌడ్ (మల్యాల ) దాసరి రాకేష్ గౌడ్ (గంగాధర )మంజ లక్ష్మీ నారాయణ గౌడ్ (బూరుగుపల్లి ) పెరుమాండ్ల నారాయణ గౌడ్ (కరీంనగర్ )కరబూజ నర్సయ్య గౌడ్ (అడ్వకేట్ జగిత్యాల ) అబ్బోరి రాజ నర్సయ్య గౌడ్ (మెట్ పల్లి )ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు తెలిపారు ,కొండగట్టు పుణ్యక్షేత్రానికి ఎంతో మంది గౌడ కులస్తులు దర్శనం కు వస్తారని,వారికి సౌకర్యార్థం నిత్యాన్నదానం సత్రం ఏర్పాటు చేసి నిరంతరంగా అన్నదాన సేవలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

# కొండగట్టులో కొబ్బరికాయ కొడితే రూ 10 వసూల్ !

మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు కొబ్బరికాయ కొట్టేచోట వసుళ్ల పర్వానికి కొందరు తెర లేపినట్లు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతుంది, భక్తులు ఎంతో దూరం నుంచి ఎన్నో కోరికలతో స్వామివారి సన్నిధి కి వచ్చి టెంకాయ మొక్కు తీర్చుకునేందుకు వస్తే కొబ్బరికాయలు కొట్టే స్థలం వద్ద భక్తుల నుండి అక్రమంగా రూ,10 లను వసూలు చేస్తున్నట్లు అంజన్న భక్తులు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు, ఆలయ అధికారులకు ఈ సంగతి తెలియదా లేక పట్టించుకోరా?అని ప్రశ్నించారు, అంజన్న సన్నిధిలో ఇదేం అవినీతి బాగోతం అని పలువురు భక్తులు విమర్శిస్తున్నారు,కొండగట్టు దేవస్థానంలో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు,

# చక్రబంధంలో మల్యాల అంగడి బజార్

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంగడి బజార్ ప్రాంతం ప్రతి శుక్రవారం చక్రబంధంలా తలపిస్తుంది, ప్రతి శుక్రవారం జరిగే వారసంతకు వచ్చే వాహనాల ప్రజల రద్దీతో అంగడిమద్రి రద్దీగా మారుతుంది, అంత బాగానే ఉన్నా,, అంగడి బజార్ రోడ్డు మాత్రం ట్రాఫిక్ చక్రబంధంలో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఒకవైపు వార సంతకు వచ్చిన జనం, మరోవైపు పెగడపల్లి, తక్కలపల్లి ,తాటిపల్లి, బలవంతపూర్ ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారుల రద్దీతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అంగడి వద్ద వాహనాలతో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది, దీనివల్ల సంతకు వచ్చే జనం స్థానికులు కూడా అవస్థలు పడుతున్నారు, ఈ ప్రాంతం నుండి వెళ్లేందుకు వాహనదారులు రాకపోకలకు కూడా అనేక అవస్థలు పడుతున్నారు , అంగడి మరీ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు, ఆటోలు వాహనాల పార్కింగ్, రోడ్డు ఇరువైపులా చిరు దుకాణాలను సంతకు మార్పించి, సంతలో కూడా రోడ్డు మార్గం సాఫీగా ఉండేందుకు గ్రామపంచాయతీ తో పాటు పోలీసులు కూడా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు,

# చొప్పదండి వార్త



# ఊరంతా క్యాలెండర్ల పంపిణీ ప్రారంభించిన డిఇఓ

మల్యాల /ప్రభాతవార్త



మండలంలోని లంబాడి పెల్లి లో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మిల్కురి మల్లారెడ్డి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూపొందించిన 2026 క్యాలెండర్ ను సంక్రాంతి పర్వదినం సందర్భంగా కరీంనగర్ డీఈవో శ్రీరామ్ మొండయ్య, మై విలేజ్ షో గంగవ్వ లు కలిసి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా, లంబాడి పెల్లి గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రతి సంవత్సరం క్యాలెండర్ ను అందజేసినట్టే ఈ సంవత్సరం కూడా పంపిణీ చేస్తున్నట్లు మల్లారెడ్డి తెలిపారు, కార్యక్రమంలో నారాయణ, దుర్గయ్య, మల్లయ్య, మధు పాల్గొన్నారు,అంతేకాకుండా, గ్రామంలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు,

# మల్యాల లో 78 వ భారత సైనిక దినోత్సవం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో 78వ భారత సైనిక దినోత్సవం నిర్వహించారు, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన జవానులకు సలాం చేస్తూ, జై భారత్ , జై సలాం , నినాదాలతో మల్యాల లోని బ్లాక్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా దేశం కోసం నిరంతరం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైనికులకు వందనాలు తెలిపారు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సైన్యంలో చేరే దేశ సేవ చేయాలని అన్నారు,

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల అందజేత

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అనేకమంది యువతులు ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొని తమ ప్రతిభ చాటారు, ఈ ముగ్గుల పోటీలను గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు, ఈ సందర్భంగా, పోటీలలో ఎంపికైన వారికి ఉత్తమ బహుమతులను గ్రామ సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం అందజేశారు, కార్యక్రమంలో వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు,



# పారదర్శక పాలనకు ప్రత్యేక యాప్

- మీ పంచాయతీ సమాచారం. మీ చేతిలోనే

-మేరీ పంచాయితీలో సమగ్ర సమాచారం

**కోనారావుపేట ప్రభాతవార్త:**

జిల్లాలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికల సమరం ముగిసింది. మండలంలో 28 గ్రామ పంచాయితీలలో సర్పంచులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక గ్రామపాలన బాధ్యత సర్పంచులు, వార్డు సభ్యులదే. పల్లెలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రూపాల్లో నిధులు మంజూరు చేస్తుం టాయి. వాటిని వేటికి ఖర్చు పెట్టాలి? ఏ అభివృద్ధి పనులు చేపట్టాలి? తదితర వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఇక పాలకులదే. పలుచోట్ల నిధుల విషయ ఎంలో అక్రమాలు చోటుచేసుకునే అవకాశముంది. పంచాయితీలకు మంజూ రయ్యే నిధులతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్న విషయంలో పాలక వర్గ సమావేశాలలో తీర్మానించి అమలు చేయాల్సి ఉంటుంది. నిధులు వ్యయం విషయం చాలా మంది అక్రమాలకు పాల్పడడంతో గతంలో చెక్ పవర్ రద్దుతో పాటు పదువులను కూడా కోల్పోయిన సందర్భాలున్నాయి. పనులు చేయకుం డానేనిధులు కాజేయడంతో చర్యలు తీసుకున్న సందర్భాలు అనేకమున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టడానికే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపకల్పన చేసింది. పాలన పారదర్శకంగా సాగుతుందా లేదాని తెలుసుకునేందుకు




కేంద్ర ప్రభుత్వం ఖిమేరీ పంచాయత్ఖి యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది.

### యాప్‌లో ఇలా..

స్మార్ట్ ఫోన్లో ప్లేస్టోర్ ద్వారా మేరీ పంచాయత్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. పేరు, ఫోన్ నంబరు వివరాలతో లాగిన్ కావాలి. రాష్ట్రం, జిల్లా, మండలం,గ్రామ పంచాయతీ వివరాలు తర్వాత క్లిక్ చేస్తే ఆ పల్లెకు సంబంధించిన నిధుల వివరాలు, వార్డు వారీగా ఖర్చులు, చేపట్టిన పనుల వివరాలు కనిపిస్తాయి. గ్రామపంచాయతీకి మంజూరైన నిధులు, వాటితో చేపట్టిన పనుల వివరాలను చిత్రాలతో సహా అధికారులు విధిగా అప్లోడ్ చేస్తారు. ఆస్తులు, ఆదాయ వివరాలు, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి, అధికారుల వివరాలు జియోట్యాగింగ్ ద్వారా నిక్షి ప్తమై ఉంటాయి. ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు చేపట్టారనేది తెలుసుకోవచ్చు.

### ఫిర్యాదులు.. సలహాలు

ఆర్థిక సంఘం ఎన్ని నిధులు విడుదల చేసింది. ఇంకా రావాల్సినవి తదితర వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. దీంతో పాలకవర్గాలు తావివ్వకుండా ప్రతి పైసా లెక్క ప్రకారం ఖర్చు అవకాశముంది. తప్పుడు లెక్కలు చూపితే పౌరులు ప్రశ్నించి సమాచారాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశముంటుంది. మరోవైపు గ్రామా అభివృధి అవసరమైన సలహాలు, సూచనలు అందించే అవకాశం ఈ యాప్ పౌరులకు లభిస్తుంది.

# రుద్రంగిలో ఎం ఆర్ సీ భవనం ప్రారంభం

రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం రుద్రంగిలో ఎం ఆర్ సీ భవనం ప్రారంభం.నూతన ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మిస్తాము.త్వరలో ఏటీసీ పనులు ప్రారంబిస్తాము.కళ్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రుద్రంగి మండల కేంద్రంలో సర్వ శిక్ష నిధులు రూ. 48కోట్ల 60 లక్షల నిధులతో మండల రిసోర్స్,ఎంఆర్సీ భవనం. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంబించారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో 21 మంది లబ్దిదారులకు కళ్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రుద్రంగిలో పలు ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థానికుల కోరిక మేరకు క్రీడల కోసం మైదానం ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలోని యువత, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి, ఉపాధి పొందేందుకు శిక్షణ అందించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం రూ. 42 కోట్లు మంజూరు చేసిందని, టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు మొదలు పెడుతామని తెలిపారు. టాటా కంపెనీ సహకారం, బాగస్వామ్యంతో దీనిలో మొత్తం ఆరు కోర్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో గోదాం నిర్మాణానికి స్థలం గుర్తిసున్నామని, దాని పనులు ప్రారంబిస్తామని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో రుద్రంగి రెండో అతి పెద్ద గ్రామమని అన్నారు. విశాలమైన రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని, కబ్జాలో ఉన్న భూమి లేని అర్హులైన నిరుపేదల భూములు తీసుకోమని స్పష్టం చేసారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నియోజకవర్గానికి త్వరలోనే సాగు నీటిని విడుదల చేయిస్తానని తెలిపారు. 132/33 సబ్ స్టేషన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. 5 కోట్ల పై చిలుకు నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఇంద్ర చౌక్ నుంచి కుక్కల గండి వరకు రూ. 4 కోట్ల 57 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం, రుద్రంగి నుంచి దసరా నాయక్ తండా అప్రోచ్ సీసీ రోడ్డు హై లెవల్ బ్రిడ్జి 2 కోట్లు 50 లక్షలతో రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని వివరించారు. 50 ఏళ్లుగా రుద్రంగి గ్రామస్థులు ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి కి 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి 30 పడుకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని అన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు 1 కోటి 50 లక్షల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని అన్నారు. రుద్రంగి గ్రామంలో ప్రధాన రహదారి పై ఇరువైపులా 2 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టమని, నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. రైతులు అంగీకరిస్తే వారికి నష్ట పరిహారం చెల్లించి అచ్చయ్య కుంటా ,నగరాం చెరువును నీటితో నింపుతామని అన్నారు.రుద్రంగిలో మండల రిసోర్స్ భవనం ఎంఆర్సీ అందుబాటులోకి రావడంతో విద్యాభివృద్ధి సమావేశాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మార్కెట్ కమిటి చైర్మెన్ చేలుకల తిరుపతి, వేములవాడ ఆర్డీఓ రాదాభాయి, డీఈఓ వినోద్ కుమార్, టీజీ ఈడబ్ల్యూ ఐడీసీఈఈ అశోక్ కుమార్, డీఈ సత్యనారాయణ, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# మేడారం జాతరకు మూడపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం

**చందుర్తి ప్రభాతవార్త:**



మేడారం సమ్మక్క సారక్క జాతరకు చందుర్తి మండలం మూడపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం శుక్రవారం తరలి వెళ్ళింది, గ్రామ సర్పంచి చిలుక మల్లేశ్వరి అంజి బాబు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం మేడారం సమ్మక్క సారక్క జాతరకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు, గ్రామ పాలకవర్గం కొలువుతీరిన నేపథ్యంలో సమ్మక్క సారక్క కు మొక్కులు చెల్లించినట్లు సర్పంచి తెలిపారు, గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామంలోని నాయకులు ప్రత్యేక బస్సులో సమ్మక్క సారక్క జాతరకు వెళ్లారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

చందుర్తి ఎస్సై రమేష్

**చందుర్తి ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు,చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు ప్రమాదాలపై యువకులకు చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు డిజిపి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇందులో గ్రామ సర్పంచ్ లను భాగస్వాములు చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజా ప్రతినిధులతోపాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు,. ఈ కార్యక్రమంలో నాయకులు దూది శ్రీనివాసరెడ్డి, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# కనుమ పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

**రుద్రంగి ప్రభాత వార్త:**రుద్రంగి మండల కేంద్రంలోని 14 ,15 వార్డులలో సంక్రాంతి కనుమ సందర్భంగా గంటే ప్రశాంత్ యాదవ్ ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యత రాబోయే తరం వారికి తెలియజేయాలని ఉద్దేశంతోనే ముగ్గుల పోటీలు నిర్వ హించడం జరిగిందని అన్నారు. మహిళలకు, చిన్నారులకు పండుగ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రథమ ,ద్వితీయ బహు మతులు అందజేసారు.ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భగవ ద్గీతను అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతలపెల్లి శ్రీను, తలారి నరస య్య, యువకులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి

**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతంలో నిరుప యోగంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రైమరీ స్కూల్ ను నిర్మించాలని కాలేజ్ ప్రాం తంలోని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం మీడియా సమావేశం నిర్వహించి ప్రజలు మాట్లాడుతూ.విద్యార్థులకు దూరబారం తగ్గించాలని కోరారు. మండల కేంద్రంలో ఒకటే ప్రైమరీ స్కూల్ ఉండడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రస్తుతం ఉన్న ప్రైమరీ పాఠశాల కాలేజ్ ఏరియా కు ఇందిరాచౌక్ ఎరియాకు వడ్డెర కాలనీకిస్తూపం ఏరియా బస్టాండ్ ఏరియా ప్రాంతంలోని విద్యార్థులకు దూరంగా ఉందని మెన్ రోడ్డుపై చిన్నారులు స్కూల్ కి వెళ్ళేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.కాలేజ్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసి కాలేజ్ ను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలని కోరారు.కాలేజ్ స్థలంలో క్రీడా మైదానం అలాగే రైతులు వడ్లు అరబోసే కల్లాలు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రైమరీ స్కూల్ మాత్రం త్వరగా నిర్మించి అందుబాటులోకి తేవాలని స్థానిక ఎమ్మెల్యే ను,మండల విద్యాధికారిని కోరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న ప్రజలు యువకులు పాల్గొన్నారు..



# ఈ వాహనం ఎక్కడిది?

నెలరోజులగా చందుర్తి బస్టాండ్ లో ద్విచక్ర వాహనం



**చందుర్తి ప్రభాతవార్త:** నెల రోజుల నుండి చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో సాయిబాబా గుడి ముందు ద్విచక్ర వాహనం (స్కూటీ) ఉంటుంది, టిఎస్07 ఈహెచ్ 1058 అనే వా హనం బస్టాండ్ ప్రాంతంలో దుమ్ము పట్టి కనపడుతుంది, నెల రోజుల నుండి ఈ వాహనం సాయిబాబా గుడి పక్కన ఉంటుందని బస్టాండ్ ప్రాంతంలోని వ్యాపారులు తెలిపారు. అసలు ఈ వాహనం ఎవరిది... ఎందుకోసం ఇక్కడ పెట్టారు... అనే చర్చ కొనసాగుతుంది

# మున్నూరుకాపు కార్యవర్గం ఎన్నిక

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని పల్లిమక్త గ్రామ మున్నూరు కాపు సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా వాసంపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ద్యావ అంజయ్య తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ఆనికి సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామ ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం

సర్పంచ్ నాగరాజు

**మంథని రూరల్ ప్రభాతవార్త ;**

గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్య ధ్యేయమని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు పేర్కొన్నారు. శనివారం సర్పంచ్ నాగరాజు, ఉప సర్పంచ్ ఆరెల్లి సుచిత వరుణ్, పాలకవర్గం సభ్యులతో కలిసి పల్లె దావఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకారంతో గ్రామంలో పల్లె దావఖానను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గ్రామంలోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కలిగి ఉండాలని వారు తెలిపారు. గ్రామాన్ని సస్యశ్యామలంగా ఉంచేందుకు ప్రజలు పాలకవర్గానికి సహకరించాలని వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయితీ కార్యదర్శి జైపాల్, ఎమ్ ఎల్ హెచ్ పి శ్రావణి, ఏఎన్ఎం శ్వేత, ఆశా కార్యకర్తలు, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆర్ల లింగయ్య, ఆర్ల జ్ఞాని, జంజర్ల గట్టయ్య, జంజర్ల రాజు, తాటి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు విజయ్, ఎరుకల సురేష్, రావుల నాగేష్, సుదర్శన్, శివ కిషోర్, ప్రజలు, పాల్గొన్నారు.

# ఆకటుకున్న ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలు విజేతలకు బహుమతులు అందజేత

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో సంక్రాతి పర్వదినాన సందర్భంగా ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలు గురువారం ఘనంగా నిర్వహించారు.గద్దలపల్లి బిట్టుపల్లి, రచ్చపల్లి,గ్రామాల డ్రైవర్లు ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలో 22మంది పాల్గొనగా బిట్టుపల్లి గ్రామానికి చెందిన పోగుల సురేందర్ 35 సెకండ్లలో రివర్స్ తీసి మొదటి బహుమతి అందుకున్నడు మొదటి బహుమతి అందుకున్న పోగుల సురేందర్‌ను గ్రామస్థులు అభినందించారు.

# 50 కిలోల బియ్యం అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని లక్ష్మీ దేవి గుడికి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాల కోసం 50 కిలోల బియ్యాన్ని సర్పంచ్ నక్కల రాజేశ్వరీ రాజయ్యల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని సతీష్, అల్లం నంరేష్, దాసరపు సంజీవ్, దాసారపు ఓదెలు, దాసారపు సంతు, పందుల రాజ్‌కుమార్, చొప్పరి సురేష్, చొప్పరి రాజేందర్, దాసారపు సది, మార్త శశి కుమార్, కట్ల శేఖర్, అల్లం రాకేష్ తదితరులున్నారు.

# లక్ష్మి దేవర పట్నాలకు రూ.5వేల విరాళం

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో లక్ష్మి దేవర పట్నాల కార్యక్రమానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.5వేల విరాళాన్ని అందించారు. ఈ విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి పట్నాల నిర్వహకులకు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ ఎఎంసి డైరెక్టర్ జాగరి సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పర్శ ఓదెలు, యువజన గ్రామ అధ్యక్షులు, వార్డు మెంబర్ దొమ్మటి రాజేందర్, జక్కుల సాయి గౌడ్, జంబోజు రాఘవచారి, పర్శ సాయిలు, చింతం అంజి, కట్ల శేఖర్, అల్లం నరేష్ తదితరులున్నారు.

# క్రికెట్ టోర్నీలో విజేతగా సుధీర్ టీం

**ముత్తారం, ప్రభాతవార్త:**



సంక్రాంతిని పురస్కరించుకొని ముత్తారం మండలంలోని సీతంపేటలో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఫైనల్స్‌లో జక్కుల సుధీర్ టీం, కూరుకుల వినయ్ టీంలు తలపడ్డాయి. ఇందులో జక్కుల సుధీర్ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన జక్కుల సుధీర్ టీంకు, రన్నర్‌గా నిలిచిన కూరుకుల వినయ్ టీంలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యులు బోయిని శ్రీనివాస్‌తో పాటు క్రీడాకారులున్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతర ఏర్పాట్లు

అర్జీ1 జీఎంతో కలిసి పనుల పరిశీలన

గాలిపటాలు ఎగురవేసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరి నదీ తీరంలో త్వరలో జరగనున్న సమ్మక్కసారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. శుక్రవారం ఆయన సింగరేణి అర్జీ1 జీఎం లలిత్ కుమార్‌తో కలిసి జాతర మైదానాన్ని, గద్దెలను సందర్శించి పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్ దీపాలు, రహదారుల మరమ్మతులు మరియు పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి యాజమాన్యం సహకారంతో మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా లోటు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలుఅనంతరం నియోజకవర్గంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని సందడి చేశారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి గాలిపటాలు ఎగురవేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై పండుగ జరుపుకోవడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

మంథని ట్రాన్స్‌కో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు

**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంథని ట్రాన్స్‌కో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లో వారు లబ్ధిదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొసిడిరగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ కుమార స్వామి, అసిస్టెంట్ లైన్మన్ రాజేష్, సిబ్బంది నాగరాజు, నితిన్ తది తరులున్నారు.






# ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలాలలో సోలార్ ఏర్పాటు చేయడం అన్యాయం

బిజెపి సీనియర్ నాయకుడు శ్రీనివాస్ పటేల్

**రామగిరి, ప్రభాతవార్త:**



ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అన్యాయమని బిజెపి సీనియర్ నాయకుడు మెలుమూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి రామగిరి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన భూమిలోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సరికాదని, రామగిరి మండలాన్ని మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు పూర్తిగా నిరక్ష్యం చేస్తున్నారన్నారు. రామగిరి మండలంలో 17, గ్రామపంచాయతీలు, సుమారు 50 వేల జనాభా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ నూతన భవనం కూడా నిర్మించలేదని పేర్కొన్నారు. మండల కార్యాలయాలు శిథిలావస్థలో ఉండటంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రజలకు సరైన సేవలు అందడం లేదన్నారు. మహిళలు, వృద్ధులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలంలోని గ్రామాలన్నీ సింగరేణి ప్రభావిత గ్రామాలే అయినప్పటికీ, నూతన ప్రభుత్వ భవనాలకు స్థలాలు కేటాయించకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కార్మిక వాడల క్వార్టర్స్‌లో నివసిస్తున్న కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తోందని అన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులు, డీఎంఎఫ్టీ నిధులు ఇతర జిల్లాలకు తరలిపోతుండగా, రామగిరి మండలానికి రావాల్సిన నిధులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు పట్టించుకోవడం లేదని, ప్రజా సమస్యలపై నిరక్ష  ్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. రామగిరి మండలానికి వెంటనే ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని, సింగరేణి సీఎస్ఆర్ నిధులు, డీఎంఎఫ్టీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సోలార్ ప్లాంట్‌ను నిలిపివేసి, ఆ స్థలాన్ని నూతన ప్రభుత్వ భవనాలకు కేటాయించేలా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు అధికారులను ఆదేశించాలని కోరారు. లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రామగిరి మండల ప్రజల సహనాన్ని ప్రభుత్వం పరీక్షి  ంచవద్దని స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

మంథని సిఐ బి.రాజు

ముత్తారంలో రోడ్డు భద్రత అవగాహన

**ముత్తారం, ప్రభాతవార్త:**

రోడ్డు భద్రత నియమ, నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని మంథని సిఐ బి.రాజు, ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ సూచించారు. అ్కలెవ్అరైవ్ కార్యక్రమంలో భాగంగా ముత్తారం తహశీల్దార్ కార్యాలయం వద్ద రోడ్డు భద్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రెప్ప పాటులో జరుగుతాయని, వాహనదారుడు ఏ మాత్రం ఆదమరిచిన ప్రమాదాలకు గురయ్యే అవకాశాలుంటాయని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు దృష్టి డ్రైవింగ్ మీదే ఉంచాలని, ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల, పిహెచ్‌సి ఉద్యోగులు పాల్గొన్నారు.



# వాసవి మాతాలయంలో పంచ కళ్యాణ మహోత్సవం



గొల్లపల్లి, ప్రభాతవార్త:
సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని వైశ్య భవనంలోనీ వాసవి మాతాలయంలో ఐదుగురు బ్రాహ్మణులచే పంచకల్యాణ మహోత్స్నవ,లక్ష గౌరమ్మలు,భోజనం ప్లేట్లు నోములు ఆర్యవైశ్యులు భక్తి శ్రద్ధలతో వైభవముగా నిర్వహించారు.మకర సంక్రాంతి పర్వదినం రోజు చేసే ప్రతి పూజ విశేషమైన ఫలితాన్ని ఇస్తుందని ఆర్యవైశ్య మాతలందరూ సామూహిక మకర సంక్రాంతి నోముల లో పంచ కళ్యాణ మహోత్స వంలో భాగంగా వేదపండితులు,కృష్ణ,అన్నారంబట్ల హిమాకర్ ల మంత్రోచ్చారణ ల మధ్య సీతారాములు, శివపార్వతులు, గోదాదేవి రంగనాథ స్వామి, శ్రీకృష్ణ రుక్మిణి, వెంకటేశ్వర స్వామి ,శ్రీదేవి, భూదేవి ల కల్యాణాన్ని వాసవి మాత ఆలయ కమిటీ అధ్యక్షులు చాడ వెంకటరమణ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ బాగుండాలని పాడి పంటలు బాగా పండి వ్యాపారాలు బాగా అభివృద్ధి చెందాలని పంచ కళ్యాణ మహోత్స వం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు కాసం రాజశేఖర్, అనంతుల భూమయ్య, ప్రధాన కార్యదర్శి వెలిశాల బుచ్చయ్య, ఉపాధ్యక్షులు పాత సంతోష్, కోశాధికారి పల్లెర్ల గంగాధర్, మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్,చాడ సత్తయ్య,నాయకులు ఎర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో పార్టీకి అండగా ఉండే వారికి తగిన గుర్తింపు ఉంటుంది

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి,ప్రభాతవార్త:
పార్టీ ఆపదలో ఉన్నప్పుడు, పార్టీ కోసం కష్టపడుతూ అండగా ఉండే వారికి తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు,మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణ్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పార్టీ మారిన వారి గురించి బాధపడాల్సిన అవసరం లేదని,బిఆర్ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని, ఎన్నో రకాల ఒడిదుడుకులను చూసిందని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం బిఆర్ఎస్ శ్రేణులు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## టీటీడీ ఆధ్వర్యంలో భగవద్గీత, రామాయణం, మహాభారతం ప్రవచనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఎనగంటి రామ్మోహన్ రావు,రమాదేవి దంపతుల భక్తి బృందం సభ్యులు మూడు రోజులపాటు గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, ఆర్యవైశ్య సంఘములో భగవద్గీత, రామాయణం, మహాభారతం ప్రవచనాలు భక్తులకు వినిపించారు. మొదటిరోజు గురువారం రోజున స్థానిక సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శుక్రవారం రోజున గోపూజ మహోత్స వాన్ని గోమాతలకు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు ఈసందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ గోమాతను పూజించడం వల్ల పౌష్య లక్షీ ్మ అనుగ్రహం లభిస్తుందని, భూమిలో సారం పెరిగి మంచి పంట చేతికొస్తుందని విశ్వసిస్తారనీ గోమాతలో సర్వశక్తులు ఇమిడి ఉంటాయని కనుమ రోజున గోమాతకు పూజ చేయడం వలన అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని యమ బాధలు తొలగిపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయన్నారు.శనివారం తో ప్రవచనాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భగవత్ బంధువులు పాల్గొన్నారు.

## మాంసం దుకాణాల వద్ద క్యూలైన్లు

**గొల్లపల్లి, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగ సందర్భంగా మూడు రోజులపాటు పండగ సంబరాలను నిర్వహిం చుకుం టారు. మొదటి రోజున భోగి, రెండవ రోజు సంక్రాంతి,మూడవ రోజు కనుమ కుటుంబ సభ్యులు అంతా కలిసి సంతోషంగా నిర్వహించుకుంటారు మొదటి రోజు బోగి మంటలు వేసుకుని,మూడవ రోజు కనుమ గోమాతను పూజిస్తారు.సంక్రాంతి పండుగ రోజున వారు తయారు చేసుకున్న వివిధ పిండివంటలతో కుటుంబ సభ్యుల తో కలిసి మాంసం తినటానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు కాగా గురువారం రోజున మటన్ మాంసం విక్రయ దుకాణాల ముందు జనాలు బారులు తీరీ నిలబడి మాంసం తీసుకెళ్లటం కనిపించింది.



## ముగిసిన క్రికెట్ టోర్నీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత వారం రోజుల క్రితం ప్రారంభించిన ధర్మపురి ప్రీమియర్ క్రికెట్ లీగ్స్ టోర్నీ శుక్రవారం ముగిసింది. గొల్ల మల్లేష్, భోగ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి టోర్నీలో కేరళ హైస్కూల్ స్పాన్సర్ చేసిన అయ్యోరి వినోద్ జట్టు విజయం సాధించగా,ఏస్ హైస్కూల్ స్పాన్సర్ చేసిన మల్లేష్ జట్టు రన్నర్ గా నిలిచింది. గెలుపొందిన జట్టుకు బి జె పి రాష్ట్ర నాయకులు దామెర రాం సుధాకర్ రావు ఆధ్వర్యంలో రూ.30 వేలు నగదు బహుమతిని అందించగా, రన్నర్ గా నిలిచిన జట్టుకు బిజెపి నాయకుడు సృజన్ రెడ్డి పక్షాన రూ.20 వేలు నగదు బహుమతిని అందించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేముల రాజేష్ పక్షాన ఇరుజట్లకు కప్స్ అందించగా,చిలుముల లక్ష్మణ్ తరుపున మెమోటోలను అందించారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ లు కాసారపు రాజుకు లభించింది.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, ఏస్ హై స్కూల్ కరస్పాండెంట్ గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కమలాపూర్ సర్పంచ్ తిరుపతి,మాజీ కౌన్సిలర్ యూనిస్,బిజెపి నాయకులు బెజ్జారపు లవన్, గాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం

చందుర్తి ప్రభాతవార్త:
చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం శుక్రవారం నుండి అందుబాటులోకి వచ్చింది, గ్రామంలో నిర్మించిన ఉప ఆరోగ్య కేంద్రాన్ని రెండున్నర సంవత్సరాల క్రితం ఆగమేఘాల మీద ప్రారంభించి నిరుపయోగంగా వదిలేశారు, ఈ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి మంచినీటి సౌకర్యం, విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగ మారింది, మంచినీటి,విద్యుత్ సౌకర్యం లేకపోయినప్పటికీ అధికారులు ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు, శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ సీ డి కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రంలో రోగులకు, గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న సేవలను హెచ్ ఈ ఓ లు ఆంజనేయులు, రాజేందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఆశా కార్యకర్త మమత పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## సంక్రాంతి సందర్భంగా ముగ్గులు మరియు వాలీబాల్ పోటీలు

గొల్లపల్లి, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని



మండలంలోని రాఘవపట్నం గ్రామంలో కరీంనగర్ డైరీ , వెనుగుమట్లలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీల తో పాటు రాఘవపట్నంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఆయా పోటీలలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించినట్లు డైరీ సంఘం అధ్యక్షులు బూస లింగయ్య అన్నారు. ముగ్గుల పోటీలలో యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాఘవపట్నంలో ముగ్గుల పోటీలలో ప్రథమ,ద్వితీయ ,తృతీయ బహుమతులు కోల కాని పద్మ, కాళ్ల మోనిక, బోనాల మానస, వెనుగుమట్లలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ఏలేటి శాన్వి 5016, జంగిలి సుకన్య 3016, నక్క నిషిత 2016 రూపాయలు 4 ,5 వ బహుమతులు కేతినేని గాయత్రి,ఒడ్నాల లావణ్య గెలుపొందారు.మూడు బహుమతులు అందజేసిన దాతలు ఏలేటి జలజసంపత్ రెడ్డి, ఏల్లాల అనన్య లవకుమార్ రెడ్డి,నేరెళ్ల నీరజ తిరుపతి గౌడ్,4,5వ బహుమతులను దాతలు మాజీ వైస్ ఎంపీపీ ఏల్లాల నారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ కమలాకర్ లు అందజేశారు. గెలుపొందిన మహిళలు మరియు వాలీబాల్ క్రీడాకారుల విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో వెనుగుమట్ల సర్పంచ్ నక్క స్రవంతిజములాకర్, రాఘవపట్నం, వెనుగుమట్ల ఉపసర్పంచ్ లు సిరవేని రవి, గొల్లపల్లి స్వామి గౌడ్, రాఘవపట్నం మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపిటిసి మధుకర్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ గౌడ్ ,డైరీ అధ్యక్షులు లింగయ్య, కార్యదర్శి మల్లేశం, డైరెక్టర్లు, రెండు గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్వర్యంలో సంబరాలు

ధర్మపురి, ప్రభాతవార్త:
మహారాష్ట్రలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కూటమి



విజయం సాధించిన సందర్భంగా ధర్మపురి పట్టణంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం టపాకాయలు పేల్చి,సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో సైతం ప్రజలు బిజెపికి మద్దతు ఇస్తారని అన్నారు. టపాకాయలు పేల్చిన అనంతరం పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుభాస్కర్, బెజ్జారాపు లవన్, తిరుమందాసు సత్యనారాయణ,వెనగందుల ప్రణీత్,బండారి లక్ష ్మణ్, స్తంభంకాడిశ్యాం, పానుగంటి రవి, గుండ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులతో సమన్వయం చేస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, విద్య, రోడ్డు రవాణా, ఆరోగ్య, ఆర్ అండ్ బి శాఖ, తదితర శాఖల అధికారులు, ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపి అంబర్ కిషోర్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాది 30 శాతం ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించేలా చొరవ చూపాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సమన్వయంతో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందుకోసం ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటిస్తూ వాహనాలు నడపడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా




హెల్మెట్ ధరించాలని, కార్ ఇతర ఫోర్ వీల్ నడిపే వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడి వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి వాహన ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ఇవి చట్టపరంగానే కాకుండా ప్రమాద సమయంలో ఆర్థిక భద్రతను కూడా కల్పిస్తాయని సీపీ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, వారి బాధ్యతాయుత ప్రవర్తనతో సమాజంలో మార్పు తీసుకురావచ్చని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగులకు సిపి హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్ రావు, ఎంఆఇ మల్లేష్, సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కృపబాయ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ రమేష్, అనూష, ట్రాఫిక్ ఎస్ఐలు హరిశేఖర్, రామరాజు తదితరులున్నారు.

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల్లో అభివృద్ధి

**-పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**

**-భీమన్న ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి, కోడె మొక్కుల చెల్లింపు**

వేములవాడ, ప్రభాతవార్త:



భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాష్ట్రంలోని ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంను మంత్రి శుక్రవారం దర్శించుకున్నారు. మంత్రి సీతక్క ఆలయానికి రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగితే పుష్పగుచ్ఛం అందజేసి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని భీమేశ్వర స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామివారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# పల్లెలు కళకళ

- పల్లె సీమలకు సంక్రాంతి శోభ !
- అంబరాన్నంటిన ఊరంతా సంక్రాంతి సంబరాలు
- పట్నం నుండి దిగివచ్చిన కుటుంబాలు
- వెల్లి విరిసిన సంక్రాంతి భోగి శోభ





మల్యాల/ ప్రభాతవార్త:

తెలంగాణలో సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన పల్లెలలో నూతన సంవత్సరంలో మొదలైన సంక్రాంతి వేడుకలు పల్లెల్లో అంబరాన్నంటాయి, భోగి, సంక్రాంతి, మకర పండగల సందర్భంగా పల్లెల నుండి ఇతర ప్రాంతాలలో ఉంటున్న కుటుంబాలు సొంత గ్రామాలకు వచ్చి సంక్రాంతి వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు, దీంతో పట్నంలో నిల్,,, పల్లెలు ఫుల్,,, గా మారాయి, సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారందరూ కన్నతల్లి లాంటి సొంత గ్రామానికి వచ్చి పండగ చేసుకున్నారు, ఈ వేడుకల్లో భాగంగా పెద్దలు తమ కుటుంబాలను స్నేహితులను కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోగా, యువకులు, పిల్లలు మర్చిపోని విధంగా ఆటలపై ఆసక్తి చూపారు, కబడ్డీ, క్రికెట్ లో తమ ప్రతిభ చూపించడమే కాకుం డా, ఈ వేదిక ద్వారా గ్రామ యువత ఒకే వేదిక వద్ద కలుసుకునే విధంగా క్రీడా పోటీలను ఆనందో త్సవాల మధ్య జరుపుకున్నారు, పనిలో పనిగా నూతనంగా ఎన్నికైన పంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు కూడా ఈ పండుగ సందర్భంగా ఆటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించి యువత మహిళలకు బహుమతులను అందించి తమ ప్రాబల్యాన్ని చాటుకున్నారు, మరోవైపు చిన్నారులు సంక్రాంతి సందర్భంగా పతంగులను ఎగరవేసి ఆనందాన్ని పంచుకున్నారు, ప్రతి ఇంటా మహిళలు ప్రత్యేకమైన ఆకర్షణతో హ్యాపీ సంక్రాంతి రంగవల్లులు గొబ్బెమ్మలు ,నవధాన్యాలతో అలంకరించి స్వాగతం పలకగా, గంగిరెద్దులు, హరిదాసుల ప్రదర్శనలు ఆటపాటలు ఆకట్టుకున్నాయి, ఈ ఏడాదంతా భోగభాగ్యాలు సిరిసంపదలతో కలగాలని అన్ని గ్రామాలలో ఉత్సాహంగా భోగి మంటలను నిర్వహించారు, ఇక గ్రామాలలో యూత్ క్లబ్, గ్రామపంచాయతీలో ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలు , పతంగులు ఎగరవేసి దృశ్యాలతో పల్లె మురిసిపోయింది, ఎక్కడెక్కడో నివాసమైన కుటుంబాలు ఉద్యోగులు విద్యార్థులు సొంత ఊళ్ళకు రావడంతో ఒక్కచోట కలవడంతో ఊరంతా కలకలలాడింది, సంక్రాంతి పండుగ శోభతో గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలు, పట్నం నుండి దిగిన కుటుంబాలు యువత మాట మంతి తో ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, దీంతో పల్లె వాతావరణం ఒక్కసారిగా పల్లె కుటుంబంతో సంతరించింగా, యువత చిన్నారుల కేరింతలు సంతోషాల మధ్య పండుగను అత్యంత ఆహ్లాదంతో జరుపుకోవడం విశేషం,

# శరవేగంగా పెద్దపల్లి అభివృద్ధి

- అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ పడేది లేదు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు
- రూ.4.59 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు



న్నామని, పట్టణం సుందరంగా మారుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని ఐటిఐ కళాశాల మైదానంలో వాకర్ సౌకర్యార్థం రూ.91 లక్షలతో, ఐటిఐ కళాశాలలో రూ. 1.5 కోట్లతో స్విమ్మింగ్ పూల్, అలాగే రూ.39 లక్షలతో పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు, అనంతరం రూ.29 లక్షలతో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్లో వెయిటింగ్ హాల్, టాయిలెట్స్ నూతన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దపల్లిలోని చందపల్లి, తెనుగువాడలో 1.50 కోట్లతో నూతన సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. అనంతరం చందపల్లి 15,16,17 వార్డుల్లో 54 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లిలో జరుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ఐటీఐ కళాశాలలో వాకింగ్ చేసే ప్రజలు సంప్రదించగా వారి కోరిక మేరకు రూ. 91 లక్షలతో నూతన వాకింగ్ ట్రాక్ లైట్లతో పాటు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలో, మహిళా పోలీస్ స్టేషన్లో, ఐటీఐ కళాశాలలో స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పట్టణంలోని చందపల్లిలో, పెద్దమ్మ నగర్లో రూ.1.50 కోట్లతో ప్రారంభం చేసుకోవడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం, గత పాలకులు పెద్దపల్లి పట్టణాన్ని దోచుకున్నారని, అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎఈ, ఐటిఐ కళాశాల ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు ఉన్నారు.

# పండుగ పూట పరేషన్

- రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం
- ఆగ్రహం వ్యక్తం చేసిన వినియోగదారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

సంక్రాంతిపండగా పురస్కరించుకొని రేషన్ బియ్యం పంపిణీ చేసే రేషన్ డీలర్ పండుగ పూట రేషన్ ఇస్తామనడంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లె గ్రామంలో గురువారం రేషన్ షాప్ ముందు వినియోగదారులు ఆందోళనకు దిగారు. ప్రతి నెల ఒకటో తారీఖ్ నుంచి 15 వరకూ రేషన్ సరుకులు పంపిణీ చేయాల్సిన డీలర్ పండుగ రోజే వచ్చి సరుకులు తీసుకోవాలంటే ఎలా తీసుకుంటామని మండిపడ్డారు. పండగకు బియ్యంతోనే పిండి వంటలు చేసుకోవాల్సి ఉండగా కిరాణా షాపుల్లో



సరుకులు తెచ్చుకొని వంటకాలు తయారుచేసుకున్నామన్నారు. పండుగ రోజే వచ్చి రేషన్ ఇస్తామని చెప్పడం పై డీలర్ ను నిలదీశామన్నారు. రేషన్ దుకాణాలపై రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా పండుగ సరుకులు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేసిన డీలర్ పై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు,స్థానికులు డిమాండ్ చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుండగా, అందులో భాగంగా ధర్మపురి లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భద్రతా ఏర్పాట్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి,తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్పి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**భూపాలపల్లి, జనవరి 16, ప్రభాతవార్త**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా శుక్రవారం భూపాలపల్లిలో రవి పటేల్ నివాసం వద్ద టిఆర్పీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ స్థాయిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని పాల్గొన్నవారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ -భూపాలపల్లిలో ప్రతి



సంవత్సరం తీన్మార్ మల్లన్న గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడబడాలని కోరుకుంటున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో టిఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్య నిరంతరం ఉంటామని తెలిపారు. అన్ని దానాల్లో రక్తదానం అత్యంత గొప్పదని తీన్మార్ మల్లన్న గారు ఎప్పుడూ ప్రేరణనిస్తూ ఉంటారని పేర్కొన్నారు. భవిష్యత్తులో భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని మరింత బలోపేతం చేస్తూ గడపగడపకు సేవా కార్యక్రమాలు చేపడతామని, 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వచ్చి తీన్మార్ మల్లన్న గారు బహుజనుల పక్షాన ముఖ్యమంత్రిగా పరిపాలన చేపడతారని రవి పటేల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ పార్టీ నాయకులు ఎస్‌పీకే సాగర్, ఇనుగాల ప్రణయ్ రాజ్, పిట్టల వెంకటేష్, గంధం సతీష్, జినుకల శ్రీను, మడే సంతోష్, రొడ్డ శ్రీనివాస్, మేనం సంతోష్, పింగిడి శంకరయ్య, నవీన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే తీన్మార్ మల్లన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ప్రతిఒక్కరికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**





ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు దివ్యాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ మాత్యులు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ముఖ్య అతిథిగా కార్యక్రమానికి విచ్చేసి కులాంతర వివాహం చేసుకున్న 15 జంటలకు, ఒక్కో జంటకు రూ.2,50,000 ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్లను మొత్తంగా 37,50,000 విలువైన ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్లను అందజేయడం జరిగినది. దీంతోపాటు ప్రభుత్వం ప్రభుత్వం తరఫున రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పసుపు కుంకుమ తో చీరను కానుకగా అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకుని సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్న జంటలకు అభినందనలు తెలియజేస్తూ అన్యోన్యంగా జీవించాలని తెలిపారు. మీరందరూ ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు. త్వరలో మిగిలిన జంటలకు కూడా బాండ్లను అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మా ప్రజా ప్రభుత్వం అన్ని జిల్లాల్లో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్లు మరియు దివ్యాంగుల కోసం దివ్యాంగుల పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థులకు కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాలకు సంబంధించిన ఐదు నెలల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజకుమార్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీద మధ్యతరగతి ప్రజలకు భరోసా సీఎం సహాయ నిధి

**ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించింది**

**అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు..**

**అన్ని వాడల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.**

**జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



బీద మధ్యతరగతి వారికి భరోసా సీఎం సహాయనిధి అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు...జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని కలవగ స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల ఎల్ ఓ సి నీ అశ్వినీ కి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగిత్యాల పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగింది. కేంద్ర ప్రభుత్వ బ్యాంక్ నుండి అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయి. మొత్తం 8 ప్యాకేజీలలో ఒక ప్యాకేజీ టెండర్ సైతం పిలిచారనీ అన్నారు. 230 పడకల ఆసుపత్రి 204 కోట్ల తో మంజూరు అయింది అని అతి త్వరలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు భూమిపూజ చేస్తారు అని అన్నారు. 50 పథకాలతో క్రిటికల్ కేర్ యూనిట్ పూర్తి అయింది త్వరలో ప్రారంభం అవుతుందని అన్నారు. పట్టణం అన్ని వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అన్నారు. ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ ఆసుపత్రిలలో గుండె చికిత్సలు సైతం పేదలకు ఉచితంగా అందిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు. విద్య వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తాను బలపరిచే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్ గోలి, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏ.ఆర్ పల్లి సర్పంచ్ కి ఘన సన్మానం

**చిట్యాల జనవరి 16 ప్రభాతవార్త :**



అఖిలభారత యాదవ సంఘం జయశంకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్, ఆధ్వర్యంలో జిల్లాలో ఎన్నికైన నూతన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని ఏలేటి రామయ్య పల్లి నూతన గ్రామ సర్పంచ్ కొడారి అశోక్ యాదవ్,ను సన్మానించారు. ఆయనతోపాటు కైలాపూర్, కొత్తపేట, వరికోల్ పల్లి ,నైన్ పాక , వెంచరామి, సర్పంచులను సైతం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కన్నె వీణ కుమార్ ,కాట్రేవుల కుమార్ యాదవ్, గొర్రె సాగర్ యాదవ్, మర్రి నరేష్ కుమార్ , అప్పం కిషన్, పోతన వేణ ఐలయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ని సన్మానించిన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్.

**చిట్యాల, జనవరి 16 ప్రభాతవార్త**



చిట్యాల నూతన సర్పంచ్ తౌటం లక్షి ్మ ని సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆమెతోపాటు ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నవీన్ పంచాయతీ పాలకవర్గ సభ్యులను మిట్టప ల్లి మిత్రమండలి వ్యవస్థాప కుడు పుల్ల సతీష్ ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత నంది అ వార్డు గ్రహీత మిట్టపల్లి సురేం దర్ ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ గ్రామపం చా యతీని ఆదర్శ గ్రామ పంచా యితీ గా అభివృ ద్ధి పదంలో ముందుకు నడపాలని అ న్నారు. క్రీడా ప్రాంగణం ల్లో జరుగుతున్నటువంటి క్రికెట్ టోర్నమెంట్ ను మిట్టపల్లి సురేందర్ సర్పంచ్ తౌటం లక్ష్మి, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్, తౌటం నవిన్ లు సందర్శించి క్రీడాకారులను అభినందిం చారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్ల నిర్మల, చెర్ల చం దు, మైదం శ్రావ్య, మిట్టపల్లి మి త్రమండలి సభ్యులు గో ల్కొండ బుచ్చన్న, కలకోట మ హేందర్ ,, సింగర్ ఈశ్వర్ ప్రసా ద్, దేవన్న, జన్నె యూ గేందర్, గురుకుంట్ల కిరణ్, పుల్ల సుమ న్, రాయిని శ్రీకాంత్, మహేష్, పాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో వోడ్నాల రాజశేఖర్ కు సన్మానం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

పట్టణంలో శుక్రవారం జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి గారి ఆధ్వర్యంలో టి పి యు ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ గారికి అభినందన పూర్వక ఆత్మీయ సన్మానం చేశారు.. ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ జాతీయవాద భావాలతో తపస్ ఉపాధ్యాయ సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు రాష్ట్ర నాయకులు ఆయిల్నేని నరేందర్రావు బోనగిరి దేవయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ప్రసాదరావు కొక్కుల రాజేష్ గార్లకు అభినందన సత్కారం చేశారు.. కార్యక్రమంలో బాజాప నాయకులు భోగ వెంకటేశ్వర్లు భోగ ప్రవీణ్ తపస్ నాయకులు గోవర్ధన్ సాయిని శ్రీనివాస్ జున్ను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

